



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



నూతన సంవత్సర శుభాకాంక్షలు

2025

పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు


విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 115 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 4 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


## భయపెడుతున్న కొత్త వైరస్



**భారత్, చైనా కీలక వ్యాఖ్యలు!**

చైనాలో కొత్త వైరస్ కలకలం ' అనే కథనాలు ప్రపంచాన్ని మరోసారి ఉలిక్కిపడేలా చేస్తున్నాయనే కామెంట్లు వినిపిస్తున్నాయి. కరోనా మహమ్మారి అనుభవాలను ఈ సందర్భంగా ప్రపంచ దేశాలు మరోసారి జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాయని అంటున్నారు. ఈ సమయంలో ఇటు భారత్

మిగతా 2

## ట్రంప్ - పుతిన్‌ల కీలక సమావేశం



**భారత్ వేదిక**

**వాషింగ్టన్ :** రష్యా – ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం అవిరామంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. పైగా ఇటీవల కాలంలో... ఈ రెండు దేశాల మధ్య యుద్ధంతో మూడో ప్రపంచ యుద్ధం ప్రారంభమైనట్లే అనే చర్చా నడిచింది. అయితే.. అమెరికా అధ్యక్షుడిగా

మిగతా 2

## ఢిల్లీలో యుద్ధం ప్రారంభం !





**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** గత దశాబ్దకాలంగా ఢిల్లీని ఆమ్ ఆద్మీ సర్కార్ నాశనం చేసిందని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 1,675 గృహాలను ఢిల్లీలోని స్లమ్ ప్రాంతాల్లో ప్రారంభించిన ప్రధాని మోదీ అరవింద్ కేజ్రీవాల్ టార్గెట్‌గా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సంక్షోభంలోకి

మిగతా 2



# విశాఖ, విజయవాడ డబుల్ ట్రక్కర్ ట్రైన్

## సీఎం చంద్రబాబు కీలక అడుగులు!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం మరియు విజయవాడ మెట్రో ప్రాజెక్టులపైన ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే విశాఖ, విజయవాడలో తొలి దశ మెట్రో ప్రాజెక్టులపై డీపీఆర్ లు సిద్ధం చేశారు. రెండు నగరాలలోనూ డబుల్ డెక్కర్ విధానంలో 25 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఏపీ సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టులకు నిర్మించే అంశం పైన సమీక్ష సమావేశం నిర్వహించారు.. మెట్రో ప్రాజెక్ట్ లపై అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు ఏపీ ప్రభుత్వం విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించడానికి సిద్ధమైన వేళ మొత్తం 66 కిలోమీటర్ల మేర విజయవాడ మెట్రో, 76.90 కిలోమీటర్ల మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టడానికి ఇప్పటికే డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లను ఆమోదించారు. ఇక 2017 లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్ పైన తాజాగా చంద్రబాబు అధికారులతో సమీక్షించారు. మెట్రో ప్రాజెక్ట్ ల కోసం కేంద్రంతో సంప్రదింపులు 2017 వరకు 100% కేంద్రం భరించే విధానం లేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100% ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కలకత్తాలో 16 కిలోమీటర్ల మేర మెట్రో ప్రాజెక్టు చేపట్టింది ఇక ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో ప్రాజెక్టులు

మిగతా 2

### పిఠాపురంలో

## మూడు రోజుల పండగ !

**పవన్ కీలక నిర్ణయం**



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించడంతో పాటు కొత్త ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు మరో వ్యూహం సిద్ధం చేసుకుంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన జనసేన పార్టీని బలోపేతం చేసుకునేందుకు వీలుగా ప్లాన్ రెడీ చేశారు. దీనికి తన సొంత నియోజకవర్గం పిఠాపురాన్ని కేంద్రంగా కూడా ఎంచుకున్నారు. ఈ మేరకు ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ

మిగతా 2

## కేటీఆర్‌కు ఏసీబీ షాక్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు ఇవాళ తెలంగాణ ఏసీబీ షాకిచ్చింది. గత బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫార్ములా ఈ–కార్ రేసు అక్రమాల విషయంలో జరుగుతున్న విచారణకు హాజరు కావాలని ఆయనకు సమన్లు పంపింది. ఈ నెల 6న విచారణకు కేటీఆర్ ను రావాలని కోరింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టు కాకుండా హైకోర్టు ఆదేశాలు తెచ్చుకున్న కేటీఆర్ కు ఏసీబీ విచారణ మాత్రం తప్పనిసరి కానుంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫార్ములా ఈ–కార్ రేసింగ్ అక్రమాలపై ఇప్పటికే కేసు నమోదు చేసిన ఏసీబీ ఆధారాలను కూడా సేకరించింది. అయితే కేటీఆర్ ను విచారణకు పిలవకముందే ఆయన హైకోర్టును ఆశ్రయించి అరెస్టు కాకుండా తాత్కాలిక ఊరట పొందారు. కానీ ఇప్పుడు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసులు పంపింది. ఈ నెల 6న ఉదయం 10 గంటలకు ఏసీబీ కార్యాలయంలో విచారణకు రావాలని కేటీఆర్ ను ఏసీబీ కోరింది. ఈ కేసులో గతంలో బీఆర్ఎస్ సర్కార్ లండన్ చెందిన ఫార్ములా ఈ–కార్ సంస్థతో చేసుకున్న ఒప్పందంలో జరిగిన ఉల్లంఘనలపై ఏసీబీ ఫోకస్

మిగతా 2

### గ్రామీణ రోడ్లకు

## ఇక మహర్దశ



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.1000 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి కేటాయించారు. ఈ రహదారుల నిర్మాణానికి జనవరి నుంచి నెలకు రూ.150 కోట్ల చొప్పున జూన్ నెలాఖరు నాటికి రూ.వెయ్యి కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్

మిగతా 2

## మంత్రి లోకేశ ఆలోచన అదుర్స్



**మంగళగిరి, విశ్వంవాయిస్ న్యూస్ :** మంగళగిరి కోసం మరో పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలో విద్యార్థులు భవిష్యత్ సాంకేతికతపై అవగాహన పెంచుకునేలా ఇన్ఫోసస్ సమకూర్చిన ప్రత్యేక బస్సు పాఠశాలల వద్దకు వెళ్లి టెక్నాలజీపై ప్రయోగాత్మకంగా బోధిస్తుంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ మరో వినూత్న ఆలోచనకు కార్యరూపమిచ్చారు. ఆధునిక టెక్నాలజీపై పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం 'ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్' అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన సాంకేతికత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. 2025 వస్తూ వస్తూనే భారీ మార్పులు రాష్ట్రంలో విద్యార్థులు భవిష్యత్ సాంకేతికతపై అవగాహన పెంచుకునేలా ఇన్ఫోసస్ సమకూర్చిన ప్రత్యేక బస్సు పాఠశాలల వద్దకు వెళ్లి టెక్నాలజీపై ప్రయోగాత్మకంగా బోధిస్తుంది. ఇందులో ఆధునిక టెక్నాలజీతో కూడిన ల్యాబులను ఏర్పాటు

మిగతా 2

పెంచి ప్రకటించిన రూ.20 వేల మత్స్యకార భరోసా

**నిధులు అందజేత**



**3**


**జనసేన అభ్యంతరంతో కత్తిపూడి గ్రామసభ వాయిదా**



### మండలిలో మరో

## వైసీపీ వికెట్ ఔట్?

**టీడీపీలో చేరనున్న పల్నాడు ఎమ్మెల్సీ**



**చిలకలూరిపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** పల్నాడు జిల్లా చిలకలూరి పేటకు చెందిన వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ పార్టీకి రాజీనామా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. వైసీపీకి రాజీనామా చేస్తున్న నేతల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అధికారం పోయిన నుంచి రాజీనామాల పర్వం వైసీపీలో గుబులు రేపుతోంది. ఇప్పటికే ముగ్గురు రాజ్యసభ సభ్యులు, 8 మంది ఎమ్మెల్సీలు రాజీనామా చేయగా, తాజాగా మరో ఎమ్మెల్సీ

### కలెక్టర్‌కు గొట్టిముక్కల

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా అధికారులను సమన్వయం చేస్తూ, జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉంటూ,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,అనతి కాలంలోనే ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ఘనత

మిగతా 2

## కోర్టులో జగన్ పిటిషన్

**ఆసక్తికరంగా సీబీఐ నిర్ణయం!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** వైసీపీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి సీబీఐ కోర్టును ఆశ్రయించారు. తనపై ఉన్న అక్రమాస్తుల కేసుకు సంబంధించి గతంలో బెయిల్ పొందిన ఆయనకు కోర్టు కొన్ని షరతులు పెట్టింది. దీంతో.. వీటినుంచి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మినహాయింపులు కోరాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా కోర్టును ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాజాగా సీబీఐ కోర్టును ఆశ్రయించారు. గతంలో తనపై కోర్టు పెట్టిన షరతుల్లో ఓ విషయంలో కోర్టు

మిగతా 2

## అందుకే 11 సీట్లు వచ్చాయి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మాజీ సీఎం జగన్ పై విమర్శలకు ఎవ్వరూ వెనక్కు తగ్గడం లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చి ఏడు నెలలు అవుతున్నా, 11 సీట్లు వచ్చాయంటూ హేళన చేయడానికి రాజకీయ ప్రత్యర్థులు పోటీపడుతున్నారు. టీడీపీ, జనసేన నేతలు ఈ విషయంలో ఓ మాదిరిగా మాటల దాడిచేస్తుంటే, తామే తక్కువా అంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ కు 11 సీట్లు రావడానికి కారణమేంటనే విషయంపై తనదైన విశ్లేషణ చేశారు చింతా మోహన్. జగన్ పై ఎన్ని కేసులు ఉంటే అన్ని సీట్లు వచ్చేవని... ప్రస్తుతం వైసీపీ అధినేతపై 11 కేసులు ఉన్నందున 11 సీట్లు వచ్చాయంటూ కామెంట్

మిగతా 2

(మొదటిపేజీ తరువాయి)

## భయపెడుతున్న కొత్త వైరస్

అటు చైనా దేశాలు ఈ వైరస్ పై స్పందించాయి. అవును... చైనాలో కొత్త వైరస్, కిటకిటలాడుతున్న ఆస్పత్రులు, త్వరలో లాక్ డౌన్ తప్పదా?.. వంటి కథనాలు వైరల్ అవుతున్న వేళ తాజాగా భారత హెల్త్ ఏజెన్సీ 'డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్' (డీ.జీ.హెచ్.ఎస్.) స్పందించింది. ఈ మేరకు డీ.జీ.హెచ్.ఎస్. ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్ దేశ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా... హ్యూమన్ మెటాఫ్ నిమో వైరస్ (హెచ్.ఎం.పీ.వీ) వ్యాప్తి పట్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఈ వైరస్ కూడా సాధారణ జలుబుకు కారణమయ్యే ఇతర శ్వాసకోస వైరస్ ల మాదిరిగానే ఉంటుందని.. పిల్లలు, వృద్ధుల్లో ఫ్లూ వంటి లక్షణాలను ఇది చూపిస్తోందని తెలిపారు. ఇక.. మన దేశంలో శ్వాసకోశ సంబంధిత వైరస్ ల వ్యాప్తికి సంబంధించిన డేటాను విశ్లేషించగా.. అందులో గత ఏడాది డిసెంబర్ వరకూ ఎలాంటి గణనీయమైన మార్పులు ఏమీ లేవని తెలిపారు. అయితే... ఎవరికైనా దగ్గు, జలుబు ఉంటే.. అలాంటి వ్యక్తులు ఎక్కువ మంద్తో కలవడం మంచిది కాదని గోయల్ సూచించారు.

**హెచ్.ఎం.పీ.వీ. పై స్పందించిన చైనా!: :** మరోపక్క తాజాగా వినిపిస్తున్న హెచ్.ఎం.పీ.వీ. వైరస్ వ్యవహారంపై చైనా స్పందించింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఓ కీలక ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా.. శీతాకాలంలో వచ్చే ఈ శ్వాసకోశ వ్యాధుల తీవ్రత గత ఏడాదితో పోలిస్తే తక్కువగానే ఉందని.. విదేశీయులు తమ దేశంలో పర్యటించడం సురక్షితమే అని పేర్కొంది. చైనాలో ఇన్ ఫ్లుయేంజాతోపాటు ఇతర శ్వాసకోశ వ్యాధుల వ్యాప్తిపై అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా స్పందించారు. ఇందులో భాగంగా... శీతాకాలంలో ఈ వ్యాధుల నియంత్రణకు సంబంధించి నేషనల్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ మార్గదర్శకాలు జారీ చేసిందని విదేశాంగ అధికార ప్రతినిధి మావో వింగ్ తెలిపారు.

**లక్షణాలు ఇవే!: :** ఈ నేపథ్యంలో హ్యూమన్ మెటాఫ్ నిమో వైరస్ (హెచ్.ఎం.పీ.వీ) వైరస్ లక్షణాలు ఏమిటి అనే చర్చ బలంగా మొదలైందని అంటున్నారు. దీంతో... ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్ మాదిరిగానే ఈ హెచ్.ఎంపీ.వీ. వైరస్ లక్షణాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు! ఈ సమయంలో.. ఈ వ్యాధి లక్షణాలు మూడు నుంచి ఆరు రోజుల్లో బయటకు కనిపిస్తాయని అంటున్నారు. ఇందులో భాగంగా.. దగ్గు, జ్వరం, గొంతు నొప్పి, ముక్కు కారడం, శ్వాస సరిగా ఆడకపోవడం, శరీరంపై దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. అది కలిగి ఉన్న వారితో ప్రత్యక్ష పరిచయం ద్వారా లేదా.. వైరస్ తో కలుషితమైన వస్తువులను తాకడం ద్వారా వ్యాపిస్తుందని చెబుతున్నారు.

## ట్రంప్ - పుతిన్‌ల కీలక సమావేశం

ట్రంప్ గెలుపు అనంతరం.. ఉక్రెయిన్ పై దాడుల విషయంలో రష్యా దూకుడు పెంచిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరోపక్క... అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం అనంతరం రషా -ఉక్రెయిన్ వార్ విషయంలో ట్రంప్ కీలక నిర్ణయం తీసుకోబోతున్నారని.. ఆ యుద్ధాన్ని ఆపడంలో తన వంతు పాత్ర పోషించబోతున్నారు. ఈ మేరకు ట్రంప్ నుంచి ప్రకటన కూడా వచ్చిన పరిస్థితి. ఈ సమయంలో.. జనవరి 20న ప్రమాణ స్వీకారం అనంతరం ట్రంప్- పుతిన్ ల భేటీ పై ఆసక్తికర చర్చ తెరపైకి వచ్చింది. 2025 వస్తూ వస్తూనే భారీ మార్పులు అవును... రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ఎఫెక్ట్ ప్రపంచ దేశాలపై విపరీతంగా పడుతుందని అంటున్నారు. ఇందులో భాగంగా... గోధుమలకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఉక్రెయిన్ నుంచి.. గోధుమ ఉత్పత్తి తగ్గిపోయింది. ఫలితంగా పలు దేశాల్లో ఆహార సంక్షోభం తలెత్తింది. ఇక.. రష్యాపై ఆంక్షలవల్ల పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగిపోయి.. ప్రపంచ వ్యాప్తంగా అన్ని వస్తువుల ధరలు పెరిగిపోయాయి! ఈ రెండు దేశాల మధ్య పరిస్థితి ఇలానే ఉంటే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్యలు మరింత పెరిగిపోయే అవకాశం పుష్కలంగా ఉందని అంటున్నారు. ఈ నెపథ్యంలో... తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉక్రెయి - రష్యా దేశాల మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతానని ప్రకటించారు డొనాల్డ్ ట్రంప్. దీంతో.. జనవరి 20 తర్వాత ట్రంప్ తో జరిగే సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడానికి అనుకూలమైన దేశాల జాబితాను సిద్ధం చేస్తుందంట రష్యా. ఇందులో భాగంగా... ఇరు దేశాలకు తటస్థమైన వేదికగా భారత్ అయితే సానుకూలంగా ఉంటుందని రష్యాకు సన్నిహితంగా ఉన్న చాలా మంది అభిప్రాయపడ్డారని అంటున్నారు. దీనికీ బలమైన కారణం ఉందని అంటున్నారు. ఇందులో భాగంగా... రష్యా %-% ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ నిష్పక్షపాతంగా వ్యవహరించిందని.. ఇది అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకోవడమే అని అంటున్నారు. పైగా ఈ ఏడాదిలో రష్యా అధ్యక్షుడు భారత్ లో పర్యటించాల్సి ఉండగా.. ట్రంప్ కూడా భారత్ లో పర్యటించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో వీరి కీలక సమావేశానికి భారత్ వేదిక అయ్యే అవకాశాలకు సంబంధించి రష్యా అధికార వర్గాల నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. వైట్ హౌస్ కూడా ఈ విషయంలో సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని అంటున్నారు.

యూరప్ ఎందుకు వద్దు?: వాస్తవానికి అమెరికా - రష్యాల అధ్యక్షుల మధ్య సమావేశాలు యూరప్ లోనే ఎక్కువగా జరుగుతుంటాయి. ఇందులో భాగంగానే... 2021లో యూఎస్ ప్రెసిడెంట్ జో బిడెన్, రష్యా ప్రెసిడెంట్ పుతిన్ లో స్విట్జర్లాండ్ లోని జెనీవాలో కలుసుకున్నారు. అయితే.. ట్రంప్ మాత్రం ప్రస్తుతం కొన్ని యూరప్ దేశాలను సందర్శించకుండా ఉండొచ్చని.. భారత్ వేదికగా సానుకూలత వ్యక్తం చేయొచ్చని చెబుతున్నారు.

## ఢిల్లీలో యుద్ధం ప్రారంభం !

నెట్టివేసి అవినీతిని ప్రోత్సహించిందని దుయ్యబట్టారు. తాను అనుకుంటే అద్దాల మేడ కట్టుకునేవాడినని.. అయితే తాను పేదల గురించి ఆలోచించి వారికోసం 4 కోట్ల గృహాలను నిర్మించాలని తలచి పూర్తి చేసినట్లు ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కోసం భారీస్థాయిలో ఖర్చు చేశారన్న ఆరోపణలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సింగ్ అధికారిక నివాసం కోసం అత్యంత ఖరీదైన గ్యాడ్జెట్స్, పరికరాలను వినియోగించినట్లు అక్టోబరు నెలలో ప్రజాపనుల శాఖ విడుదల చేసిన లేఖలో ఉంది. ఈ పరికరాల కొనుగోలు కోసం కొన్ని కోట్లు వెచ్చించినట్లు సమాచారం. ఈ అంశమే ఢిల్లీ ఎన్నికల వేళ అధికారిక ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్ష బీజేపీ మధ్య హాట్ టాపిక్‌గా నిలిచింది. చిన్న గ్యాప్ దొరికితే చాలు బీజేపీ ఆమ్ ఆద్మీ పార్టీని, అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది.ఇక ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఘాటు కౌంటర్ ఇచ్చారు.ఢిల్లీలో బీజేపీ జోక్యాన్ని అరవింద్ కేజ్రీవాల్ తప్పుబట్టారు. అంతేకాదు మోదీ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ అవి తన వ్యక్తిగతమైనవని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వంలో నాణ్యమైన విద్యనందించడంలో సరికొత్త రికార్డు సృష్టించిందని,ఆరోగ్య వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చిందని, వనరులను అభివృద్ధి చేసిందని కేజ్రీవాల్ గుర్తు చేశారు.ఇవన్నీ బీజేపీ హయాంలో ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ గత పదేళ్లలో ఢిల్లీకి ఏం చేయలేదని అన్నారు కేజ్రీవాల్.2022 నాటికి శాశ్వత గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ.. ఐదేళ్లలో కేవలం 4700 ఇళ్లు మాత్రమే నిర్మించిందని గుర్తు చేశారు. అదే ఆప్ ప్రభుత్వంలో 22వేల తరగతులు, మూడు కొత్త యూనివర్శిటీలు, లెక్కలేనన్ని అభివృద్ధి పనులు చేసి చూపామని చెప్పారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో మెరుగైన వనరుల అభివృద్ధికి కృషి చేసిందని ప్రధాని మోదీ అన్నారు.ఈ సందర్భంగా ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని అశోక్ విహార్‌లో ఉన్న సీతు స్లమ్ రీహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద నిర్మితమైన ఇళ్ల తాళాలను లబ్ధిదారులకు లేదా అర్హులకు ప్రధాని మోదీ అందజేశారు. ఈ ఇళ్ల కోసం వారు సాధారణ నిర్మాణపు ఖర్చును మాత్రమే భరించారు. ఇక ఇదే సమయంలో ప్రధాని మోదీ నౌరోజీ నగర్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్, సరోజినగర్‌లో రెసిడెన్షియల్ క్వార్టర్స్‌ను ప్రారంభించారు. మురికివాడలను కూల్చేసి వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా బీజేపీ వ్యవహరించిందని అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. బీజేపీకి ఓటు వేస్తే ఢిల్లీలోని మురికివాడలన్నిటినీ కూల్చివేసేవారని అన్నారు. ఢిల్లీని నిజంగా నాశనం చేసింది బీజేపీనే అని కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## డబుల్ ట్రక్కర్ ట్రైన్

చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని చంద్రబాబు భావిస్తున్నారు. మెట్రో నిర్మాణంపై అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని పేర్కొన్న చంద్రబాబు ఆ చట్టప్రకారం తమకు మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం సాయం చేయాలని పేర్కొన్నారు. లేదంటే 2017 మెట్రో పాలసీ ప్రకారం అయినా కేంద్ర సాయం అందించాలని ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని చంద్రబాబు పేర్కొన్నారు. నాలుగేళ్లలో రెండు నగరాలలో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. విశాఖ, విజయవాడలో డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో విశాఖ, విజయవాడలో చేపట్టే మెట్రో ప్రాజెక్టులో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయడానికి నిర్ణయించిన చంద్రబాబు హైవే ఉన్నచోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మించాలని నిర్ణయించారు. ఈ విధానంలో కింద రోడ్డు, దానిపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రో వస్తాయి. కేంద్రాన్ని ఒప్పించి మెట్రో నిధులు రాబట్టాలని చంద్రబాబు ప్లాన్ విశాఖలో మొదటి స్టేజ్లో మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కిలోమీటర్లు, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు నాలుగు కిలోమీటర్ల డబల్ డెక్కర్ మోడల్ లో మెట్రో నిర్మించనున్నారు. ఇక విజయవాడలో రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. దీనికి కేంద్రాన్ని ఒప్పించడానికి కేంద్ర సాయం తీసుకోవడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు.

## మూడు రోజుల పండగ !

ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు పార్టీ ప్లీనరీ నిర్వహించాలని అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. మార్చి 12, 13, 14 తేదీల్లో పిఠాపురం నియోజక వర్గంలో ఆవిర్భావ దినోత్సవ ప్లీనరీ నిర్వహించబోతున్నారు. ప్లీనరీ నిర్వహణపై విజయవాడలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో అధికారంలో లేకపోయినా జనసేన పార్టీ ఆవిర్భావ సభల్ని పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించే వారు. వాటి విషయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వంతో సై అంటే సై అనే వారు. అలాగే ఆవిర్భావ సభల్లో పవన్ ప్రసంగాలు కూడా వాడివేడిగా ఉండేవి. అయితే ప్రభుత్వంలోకి వచ్చాక పవన్ దూకుడు తగ్గిందనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తిరిగి జనసేన పార్టీ కార్యకర్తలు, తన అభిమానుల్లో జోష్ నింపేందుకు పవన్ ప్లీనరీని వాడుకునే అవకాశముంది. ఏపీలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో టీడీపీ, బీజేపీతో కలిసి పవన్ ముందుకు సాగుతున్నారు. అయితే భవిష్యత్తులో రాజకీయ పరిస్థితులు ఎలా మారినా జనసేన పార్టీకి ఇబ్బంది లేకుండా ఉండాలంటే క్షేత్రస్థాయిలో బలపడాల్సిన అవసరం ఎంతో ఉంది. అందుకే పార్టీ పటిష్టతపై పవన్ ఫోకస్ పెడుతున్నారు. ఇందులో భాగంగానే ఒక్క రోజు జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభను కాస్తా ప్లీనరీగా మార్చి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులోనే పార్టీలో నేతల చేరికలు కూడా ఉంటాయని సమాచారం.

## కేటీఆర్‌కు ఏసీబీ షాక్

చేస్తోంది. ముఖ్యంగా ఒప్పందానికి ముందే బీఆర్ఎస్ సర్కార్ కారు రేస్ నిర్వహణకు మేనేజ్ మెంట్ కమిటీ ఏర్పాటు చేయడం, ఫార్ములా 9 సీజన్ నిర్వహణకు నిధుల విడుదలకు హెచ్ఎండీఏ అధికారి అరవింద్ కుమార్ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకపోవడం వంటి ఉల్లంఘనలు ఉన్నాయి. మరోవైపు ఇదే కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈ నెల 7న విచారణకు హాజరు కావాలని కేటీఆర్ కు సమన్లు పంపింది. దీంతో ఈ నెల 6న ఏసీబీ విచారణకు హాజరు కానున్న కేటీఆర్..ఆ తర్వాత రోజే ఈడీ విచారణకు హాజరు కావాల్సిన పరిస్థితి. దీంతో కేటీఆర్ ఏసీబీ, ఈడీ విచారణలకు హాజరవుతారా లేక కోర్టును ఆశ్రయిస్తారా తేలాల్సి ఉంది. ఈ కేసులో ఏసీబీ సేకరించిన ఆధారాలను తీసుకుని ఈడీ విచారణ జరపాల్సి ఉంది. దీంతో ఏసీబీ విచారణ తర్వాత అవే ఆధారాలతో ఈడీ కేటీఆర్ ను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి.

## అందుకే 11 సీట్లు వచ్చాయి

చేశారు. ప్రజలు వైసీపీని, జగన్ ను అస్సలు పట్టించుకోవడం లేదని సీనియర్ నేత చింతా మోహన్ అభిప్రాయపడ్డారు. జగన్ ఇచ్చిన డబ్బు కోసమే కొందరు కాంగ్రెస్ నాయకులు వైసీపీలో చేరారని చెప్పారు. తిరుపతి ఎంపీగా ఆరు సార్లు గెలిచారు. పీవీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల్లో కేంద్ర మంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ వాదిగా బలమైన గొంతు వినిపించే చింతా మోహన్ వైసీపీపై తరచూ విమర్శలు చేస్తుంటారు. తాజాగా జగన్ కేసులతో పోల్చుతూ 11 సీట్లు గెలవడంపై ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి.

## ఇక మహర్దశ

శాఖలపై సచివాయలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ రహదారులకు సంబంధించి సీఎం రేవంత్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత కాలంలోని ఎడ్ల బండ్లు, సైకిళ్లు, మోటార్ సైకిళ్ల రాకపోకలకు అనుగుణంగా సింగిల్ లైన్, డబుల్ లైన్ రోడ్ల వెడల్పును నిర్ణయించారన్నారు. ప్రస్తుతం మారుమూల పల్లెల్లోనూ కార్లు, ట్రాక్టర్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు తిరుగుతున్నందున వాటి రాకపోకలకు వీలుగా ఆయా రహదారుల కొలతలను పునఃనిర్వచించాల్సి ఉందని స్పష్టం చేశారు. ఆయా వాహనాలు ఆటంకాలు లేకుండా సాగిపోయేందుకు వీలుగా రహదారులను నిర్మించాలన్నారు సీఎం రేవంత్. తండాలు, గూడేలను పంచాయతీలు చేసినా వాటికి రహదారులు, పంచాయతీ, పాఠశాల భవనాల నిర్మాణాలను విస్మరించారని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీటీ రోడ్డు లేని పంచాయతీ ఉండకూడదని తేల్చి చెప్పారు. గ్రామాల నుంచి మండలాలకు సింగిల్ రోడ్లు, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో గుంతలు పడిన రహదారులకు వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రహదారుల నిర్మాణ ప్రమాణాల్లో తేడాలు ఉన్నాయని.. ఇక ముందు అలా ఉండడానికి వీల్లేదని సీఎం స్పష్టం చేశారు. రెండు శాఖల పరిధిలోని ఒకే రకమైన నాణ్యతాప్రమాణాలతో నిర్మించాలని సీఎం రేవంత్ సూచించారు. వాహనదారులు తాము ప్రయాణించేది పీఆర్ రోడ్డా.. ఆర్ అండ్ బీ రోడ్డా అనే విషయాన్ని పట్టించుకోరని.. కేవలం ప్రయాణం ఎలా సాగుతుందనేది ప్రధానమన్నారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు సైతం రహదారులు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## వైసీపీ వికెట్ ఔట్?

రాజీనామా లేఖ పట్టుకుని తిరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ పార్టీకి రాజీనామా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. వైసీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్న రాజశేఖర్ చిలకలూరిపేట సమన్వయకర్తగా మాజీ మంత్రి విడదల రజనీని నియమించడం పట్ల గుర్రుగా ఉన్నారని చెబుతున్నారు. 2019లో తన సీటు త్యాగం చేసి విడదల రజనీకి ఇచ్చిన రాజశేఖర్ ను ఎమ్మెల్సీగా నియమించారు. అయితే 2024 ఎన్నికలకు ముందు రజనీని గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి పంపారు. ఎన్నికల్లో ఓడిన ఆమెను మళ్లీ చిలకలూరిపేటకు తేవడంపై ఎమ్మెల్సీ రాజశేఖర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2004లో స్వతంత్ర ఎమ్మెల్యేగా చిలకలూరిపేట నుంచి గెలిచిన మర్రి రాజశేఖర్ తొలి నుంచి వైఎస్ కుటుంబ విధేయుడిగా ముద్రపడ్డారు. 2009లో కాంగ్రెస్, 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన ఆయన 2019లో విడదల రజినీ కోసం తన సీటును త్యాగం చేశారు. 2024 ఎన్నికల్లో ఆమెకు వ్యతిరేకంగా సర్వేలు ఉన్నాయని సీటు మార్చారు. చిలకలూరిపేట ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన రజినీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రాజశేఖర్.. ఇప్పుడు తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో జట్టు కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు ముందు నలుగురు, ఎన్నికల అనంతరం నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేశారు. దీంతో శాసన మండలిలోనూ ఆ పార్టీకి బలం తగ్గిపోతోంది. త్వరలో మరికొద్ది మంది పార్టీకి గుడ్ బై చెప్పేస్తారన్న ప్రచారం నేపథ్యంలో అనూహ్యంగా మర్రి రాజశేఖర్ పేరు తెరపైకి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఆయనను బుజ్జగించేందుకు వైసీపీ అధిష్టానం సిద్ధమవుతుందా? లేక పోతే పోనీ అని వదిలేస్తుందా? అన్నది చూడాల్సివుంది.

## మంత్రి లోకేశ్ ఆలోచన అదుర్స్

చేశారు. ప్రస్తుతం ఒక బస్సు సిద్ధమవగా, ఆ బస్సు ద్వారా మంగళగిరి నియోజకవర్గంలోని ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. ఈ నమూనా వాహనాన్ని ఉండవల్లిలోని తన నివాసంలో స్వయంగా పరిశీలించిన మంత్రి లోకేశ్ పైలట్ ప్రాజెక్టుగా ముందుగా తన సొంత నియోజకవర్గం మంగళగిరిని ఎంపిక చేశారు. డిజిటల్ ఇండియా విజన్, ఈఎస్‌ౕ విజన్ 2030 (ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, ఎస్టీఈఎమ్ లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ ప్రధాన లక్ష్యం. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్-ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలపై అవగాహన వస్తుందని, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఏపీ మేకర్ ల్యాబ్ బస్సులో విద్యార్థులకు 90 నిమిషాల పాటు ఇంటరాక్టివ్ లెర్నింగ్ క్లాసు ఉంటుంది. తర్వాత విద్యార్థుల ఆసక్తి మేరకు ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్ ఫారమ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్పిస్తారు. వరల్డ్ క్లాస్ టెక్నాలజీ సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు. మొబైల్ ల్యాబులో ల్యాప్ టాప్లు, ట్యాబులు, వర్క్ స్టేషన్లు, ప్రయోగాల కోసం ప్రత్యేక కిట్స్ అందుబాటులో ఉన్నాయి. ఇందు కోసం ఇన్ఫోసిస్ రూ.5 కోట్లను వెచ్చించి ఒక బస్సును ల్యాబ్ గా మార్చింది. దీనికి ఏటా రూ.40 లక్షలు నిర్వహణ వ్యయమవుతుంది. విద్యార్థులకు కోర్సు కంటెంట్ తోపాటు ట్రైనర్ సపోర్టు కూడా అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ ఒక్కో విద్యార్థిపై రూ.1500 ఖర్చు చేస్తుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి మూడు నెలలకు 4800 మంది విద్యార్థులను ఎంపిక చేస్తారు. ప్రతిరోజూ 20 మంది విద్యార్థుల చొప్పున 4 బ్యాచ్ లకు శిక్షణ ఇస్తారు.

## కోర్టులో జగన్ పిటిషన్

ఉత్తర్వుల్లో మినహాయింపు కోరుతూ శుక్రవారం నాడు హైదరాబాద్ లోని సీబీఐ కోర్టును ఆశ్రయించారు. దీనికి కారణం... ఆయన విదేశాలకు వెళ్లనుండటమే. జగన్ కుమార్తె లండన్ లో చదువుతున్న సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో జగన్ దంపతులు యూకే వెళ్లేందుకు ప్లాన్ చేసుకున్నారట. ఇందులో భాగంగా... ఈ నెల 11 నుంచి 15 వరకూ భార్య భారతితో కలిసి జగన్ విదేశీ పర్యటన చేపట్టాలని ప్లాన్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే.. సీబీఐ కోర్టును ఆశ్రయించారు. గతంలో ఇచ్చిన బెయిల్ షరతులను సడలించాలని.. తన విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జగన్ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సమయంలో... సీబీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది.. జగన్ విదేశీ పర్యటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తుందా.. లేక, గతంలో మాదిరిగానే జరిగే అవకాశం ఉందా అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ జగన్ విదేశీ పర్యటనలకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు బెయిల్ షరతుల్ని సడలించింది! మరోపక్క జగన్ అక్రమాస్తుల కేసులో మరో కీలక నిందితుడిగా ఉన్న ఎంపీ విజయసాయిరెడ్డి కూడా విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చింది. అయితే.. అధికారంలో లేకపోవడంతో సీబీఐ నిర్ణయం ఆసక్తిగా మారిందని అంటున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

కలెక్టర్ ప్రశాంతికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇటీవల డిఎల్ఎస్ఏ సభ్యునిగా నియమింపబడిన అనంతరావును కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## కర్ణాటకలో ఫ్రీ బస్సు ఎఫెక్ట్!

### కాంగ్రెస్ సర్కారు సంచలన నిర్ణయం



**బెంగళూరు :** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం కలకలం రేపుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న క్రమంలో తాజాగా బస్సు టికెట్ ఛార్జీలను ఏకంగా 15 శాతం పెంచుతూ సిద్ధరామయ్య ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కర్ణాటక కేబినెట్ ఛార్జీల పెంపునకు ఆమోదం తెలిపింది. ఇంధన ధరలు, సిబ్బందిపై వ్యయం వంటి నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ చెప్పారు. కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ , నార్త్ వెస్ట్ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్, కళ్యాణ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ , బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ రవాణా కార్పొరేషన్లలో బస్సు ఛార్జీలను 15 శాతం పెంచారు. ఈ నాలుగు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్లలో పదేళ్ల క్రితం డీజిల్ వినియోగం రూ. 9.16 కోట్లు ఉండేదని.. ఇప్పుడు అది రూ. 13.21 కోట్లకు పెరిగిందన్నారు మంత్రి పాటిల్. ఇక సిబ్బందిపై రోజువారీ ఖర్చు రూ. 12.95 కోట్ల నుంచి 18.36 కోట్లకు పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఛార్జీల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందంటూ తమ నిర్ణయాన్ని మంత్రి పాటిల్ సమర్థించుకునే ప్రయత్నం చేశారు. కాగా, కర్ణాటకలో అమలవుతున్న ఫ్రీ బస్సు పథకం 'శక్తి' నాన్ లగ్జరీ బస్సుల్లో కొనసాగుతుందని మంత్రి తెలిపారు. రూ. 2వేల కోట్ల మేర ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను క్లియర్ చేశామని చెప్పారు. అయితే, 13 శాతం, 15 శాతం ఛార్జీల పెంపు గురించి చర్చించామని, కానీ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలో ఉన్న టికెట్ రేట్లను పరిశీలించి 15 శాతం శాతం బస్సు ఛార్జీలు పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి పాటిల్ వివరించారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం బస్సు ఛార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్ష బీజేపీ మండిపడుతోంది. మహిళలకు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఇలా బస్సు ఛార్జీలు పెంచడంతో సామాన్య ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగు తోందన్నారు. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం వల్ల పేదలకు, సామాన్యులకు ఏం ప్రయోజనం ఉంటుందని నిలదీస్తున్నారు. వెంటనే కర్ణాటక ప్రభుత్వం బస్సు ఛార్జీలను పెంచాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఫ్రీ మీల్స్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంత గానో కృషి చేస్తోంది. ఆర్థిక సమస్యల కారణంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని చంద్రబాబు సర్కార్ అనేక పథకాలు అమలు చేస్తోంది. "తల్లికి వందనం" పథకం కింద రూ.15 వేలు ఇవ్వాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన" పథకం కింద ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు భోజనం అందిస్తోంది. అయితే ఈ పథకం అమలును విస్తృతం చేసేందుకు చంద్రబాబు సర్కార్ తీర్మానం చేసింది. ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం ఆదేశాలతో జీవో ఎంఎస్ నెంబర్ 40ను ఏపీ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గతేడాది డిసెంబర్ 31 జారీ చేశారు. సాధారణంగా ఇంటర్ కళాశాలలు మండల కేంద్రాలు, పట్టణాల్లో ఉంటాయి. అప్పటి వరకూ గ్రామాల్లో చదువుకున్న విద్యార్థులు కొంతమంది ఆర్థిక సమస్యలు, పేదరికం కారణంగా పదో తరగతి తర్వాత చిన్నచిన్న పనుల్లో చేరిపోయి కుటుంబానికి అండగా ఉందామని భావిస్తుంటారు. అలాంటి వారిని చదువు వైపు పోత్సహించేందుకు 2014-19 మధ్య ఇంటర్ విద్యార్థులకు సైతం అప్పటి టీడీపీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేసింది. అయితే ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వారికి ఆ పథకాన్ని రద్దు చేసింది. అమ్మకు వదనం కింద వారికి నగదు చెల్లిస్తున్నామని, అందుకే పథకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో అనేక మంది పేద విద్యార్థులు మళ్లీ చదువుకు దూరం అయ్యారు. ఈ విషయంపై 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ యువగళం పాదయాత్రలో అనేక మంది విద్యార్థులు నారా లోకేశ్ వద్ద తమ గోడు వెల్లబోసుకున్నారు. తల్లిదండ్రులు ఉదయానే లేచి తమకు భోజనం అందించడం కష్టంగా మారిందని, కొన్నిసార్లు భోజనం అందక బస్ మిస్ అయ్యే వాళ్లమని వివరించారు. ఆటోలకు వెళ్లాలంటే డబ్బులు ఉండేవి కాదని, ఆర్టీసీ బస్సులో బస్ పాస్ ద్వారా రోజూ కళాశాలకు వెళ్లి చదువుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం అందిస్తే తమకు చాలా ఉపయోగంగా ఉంటుందని విద్యార్థులు చెప్పుకొచ్చారు. దీంతో ఎన్నికల్లో గెలిచిన వెంటనే పథకాన్ని పునరుద్ధరిస్తామని నారా లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించడంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జనవరి 1 నుంచి పథకాన్ని అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు రూ. 29.39 కోట్ల బడ్జెట్ కేటాయించింది. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం అమలుకు ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్, మధ్యాహ్న భోజన కార్యక్రమం డైరెక్టర్లు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలిచ్చింది.



## ప్రమాదాలు నివారణకై పరిశీలన

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం కామనగరువు ఏరియా నేషనల్ హైవే ఆమని ఆటోమొబైల్ ఎంటర్‌ప్రైసెస్ వద్ద ప్రతీరోజు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ఆ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు. అక్కడ పరిస్థితులను అధికారులకు వివరిస్తున్న గ్రామ సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్, చిందాడ గురువు సర్పంచ్ గణేష్ ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు.



## మదర్ థెరిస్సా బ్లైండ్ స్కూల్‌లో దుప్పట్లు, రగ్గులు అందించిన ఎమ్మెల్యే తనయుడు

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు ఇచ్చిన దుప్పట్లు, రగ్గులను ఊబలంక గ్రామంలోని మదర్ థెరిస్సా బ్లైండ్ స్కూల్లో పిల్లలకు ఎమ్మెల్యే తనయుడు బండారు కృష్ణ సందీప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడపాటి కాసురెడ్డి, దండు విజయ్ రాజు,మల్లిడి చిట్టిరెడ్డి, మేడపాటి సురేష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.





శనివారం 4/జనవరి/2025
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

### ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు
## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బుల్లియ్య



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు అంబాజీపేట మండలం పుల్లేటి కుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం బుల్లియ పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు.

### రాష్ట్ర మంత్రి సుభాష్‌కు
## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బుల్లియ్య

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు అంబాజీపేట మండలం పుల్లేటి కుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.



## జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు ఎంపికైన జాహ్నవి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు అనే ప్రాజెక్టు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం స్థాయిలో ప్రథమ బహుమతి పొందిందని గంగలకుర్రు అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ గురువారం మండలస్థాయిలో పుల్లేటికుర్రు హైస్కూల్‌లో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని చొల్లంగి జాహ్నవి శివ దుర్గ ఇండివెడ్యువల్‌గా అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు అనే ప్రాజెక్టును తయారు చేసి ప్రదర్శించడం జరిగిందన్నారు. అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు (ఎస్‌బిఎస్‌పి) అనేది అంతరిక్షంలో సౌర ఫలకాలను ఉంచి, సూర్యుని నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసి, దానిని భూమికి పంపించే విధానమే ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశంగా విద్యార్థిని జాహ్నవి శివదుర్గ రూపకల్పన చేయడం జరిగిందన్నారు. తమ పాఠశాల విద్యార్థిని శనివారం నాడు పి.గన్నవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్ఎం రాజశేఖర్ తెలిపారు. అనంతరం ప్రశంసాపత్రం, మెమోంటోలను విద్యార్థి జాహ్నవి శివదుర్గకు హెచ్ఎం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన చొల్లంగి జాహ్నవి శివదుర్గ ను గ్రామ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపిటిసి విత్తనాల భవాని శేఖర్ ,ఉప సర్పంచ్ బంధన రాంబాబు, గ్రామ పెద్దలు ఎంఎం శెట్టి ,కట్టా సుబ్రహ్మణ్యం, ఎంఈఓ-1 కాంద్రేగుల వెంకటేశ్వరరావు, ఎంఈఓ-2 మోకా ప్రకాష్ ఉపాధ్యాయులు అభినందించారు.


### ఓఎన్జిసి అంగర బావిలో
## గ్యాస్ లీకేజ్‌ని అధికారులు అరికట్టారు

**ఆర్.డి.ఒ. డి.అఖిల**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం అంగర ఓఎన్జిసి బావిలో శుక్రవారం మధ్యాహ్నం 12:45 గంటలకు గ్యాస్ పైప్ లైన్ లీకైన కొన్ని నిమిషాల పాటు గ్యాస్ బయటకు విడుదలైన నేపథ్యంలో ఓఎన్జిసి, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు తక్షణమే స్పందించి గ్యాస్ లీకేజీ ని అరికట్టడం జరిగిందని రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారిని డి అఖిల గురువారం ప్రకటనలో తెలిపారు. చుట్టు పక్కల నివసించే ప్రజలు ఎవరు భయభ్రాంతులకు గురవ్వాల్సిన అవసరం లేదని అధికారులు గ్యాస్ లీకేజ్ను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకున్నారన్నారు. ఓఎన్జిసి అగ్నిమాపక రెవెన్యూ సిబ్బంది గ్యాస్ లీక్ అయిన ప్రాంతంలోనే ఉండి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

### వాటర్ కలర్స్‌తో
## సావిత్రి బాయి పూలే చిత్రపటం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సావిత్రి బాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని మండపేట యం.పీ.యస్ స్కూల్ కి చెందిన డ్రాయింగ్ టీచర్ ఇందుగ మిల్లి సౌధాగర్ సావిత్రి బాయి పూలే యొక్క ప్రతిమను లిఖించి నివాళి అర్పించారు. భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయినిగా, సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్యగా, కుల మతాలకు అతీతంగా సమాజానికి భర్తతో కలిసి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడు తుందని నమ్మి విద్యనందించిన సేవలను గౌరవిస్తూ 1998లో భారత ప్రభుత్వం తపాలా బిళ్ళ పై ఆమె రూపాన్ని ముద్రించారని, అంతటి గొప్ప వ్యక్తిని ని గూర్చి సమాజానకి, విద్యార్థులకు తెలియ చెప్పాలనే ఉద్దేశ్యంతో వాటర్ కలర్స్ వినియోగించి ఈ కళాఖండాన్ని రెండు గంటలు సమయం వెచ్చించి చిత్రించానని తెలియచేసారు.

## దంత వైద్యురాలు సేవలు ప్రశంసనీయం

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆస్పత్రిలో దంత వైద్యురాలు ఉండవిల్లి హిమబిందు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు కొనియాడారు. స్థానిక మండలంతో పాటుగా, ఆత్రేయపురం మండలంలోని పరిసర ప్రాంతాల వాసులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు.

### పెంచి ప్రకటించిన రూ.20 వేల
## మత్స్యకార భరోసా నిధులు అందజేత

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న ఏప్రిల్ ఒకటో తేదీన ఇటీవల క్యాబినెట్లో పెంచి ప్రకటించిన రూ 20 వేల మత్స్యకార భరోసా నిధులు అందించి చేపల వేట నిషేధిత సమయాన్ని ఏప్రిల్ 15 నుండి ప్రకటించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ మత్స్యశాఖలు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కె అచ్చేన్ననాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని కోరంగి గ్రామంలో ఓ ఎన్ జి సి గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు పను లు మూలంగా చేపల వేట జీవనోపాధి కోల్పోయిన మ త్స్యకారులకు ఓఎన్జిసి ప్రకటించిన నష్టపరిహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియుల గంగపుత్రుల అభ్యున్నతికై పలు సంక్షేమ కార్యక్రమాలను గతంలో మాదిరిగా రాయితీలతో వలలు నావలు ఐస్ బాక్సులు చేపల ఇన్సులేటెడ్ వాహనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. మత్స్యకార భరోసా గతంలో 10,000 రూపాయలు ఉండేదని ఇప్పుడు ప్రభుత్వం 20 వేలకు పెంచి చేపల వేట నిషేధిత సమయానికి ముందే అందించి చేపల వేట నిషేధిత సమయాన్ని ప్రకటించనున్నదని తెలిపారు. రైతు భరోసా గతంలో కన్నా పెంచి రాష్ట్ర ప్రభుత్వం 10 వేలను కేంద్రం మరో 10 వేలను వెరసి 20 వేల ను ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందన్నారు. అదేవిధంగా తల్లికి వందనం ఇంటిలో ఎంత మంది చిన్నా రులు ఉన్నా ఒక్కొక్కరికి 15,000 చొప్పున వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం లోనే అందించడం జరుగు తుందన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేనందున ఈ ఏడాది తల్లికి వందనం అమలు చేయడానికి వీలు పడలేదని వచ్చే ఏడాది పాఠశాలలు ప్రారంభ సమయంలోనే నిధులు తల్లులు ఖాతాకు జమ చేయడం జరుగుతుంద న్నారు. గత ఆరు నెలలుగా ఆర్థిక వ్యవస్థను మెరుగు పరిచి గాడిలో పెట్టడం జరుగుతుంద న్నారు. ఏటా 15% వృద్ధి రేటుతో స్వర్ణాంధ్ర ఏ2047 సాధించేందుకు విజన్ డాక్యుమెంట్ను ప్రారంభించుకోవడం జరిగిందని తద్వారా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రా నికి ఇటీవల కాలంలో అన్ని విధాలుగా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపన దిశగా పెట్టుబడులు నమ్మకంతో వస్తున్నాయని తద్వారా ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు రాబోయే ఐదేళ్లలో కల్పించడం జరుగు తుందన్నారు. జిఎస్‌పిఎస్ ఓఎ న్జిసి సంస్థలు సముద్ర తీరంలో పైప్లైన్లు వేయడం మూలంగా చేపల వేట కోల్పోయిన మత్స్య కారులకు 2006 నుండి చేపల వేట నిషే ధిత కాలానికి సంబంధించి నష్టపరిహారాలను చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా అమలు



చేయడానికి కేంద్రం సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో పాటు పడుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చి ఆర్థిక సంపదను పెంచే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధముగా సామాజిక భద్రతా పింఛన్లు 4000 వరకు పెంచి 64 లక్షల మందికి ఇవ్వడం జరు గు తుందన్నారు. అర్హులకే పింఛన్లు దక్కాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హు లకు పింఛన్లు దక్కకుండా తనిఖీకి ప్రభుత్వం చర్యలు తీసు కుందని మూడు నెలల కాలవ్యవధిలో సరిదిద్దడం జరుగుతుందన్నారు. ఐదు రూపాయలకే భోజనాన్ని అన్న క్యాంటీన్ ద్వారా అందిం చే వ్యవస్థను పునరుద్ధరించడం జరిగిందన్నారు. 2014- 2019 మధ్యకాలం మత్స్య కారులకు స్వర్ణయుగమ న్నారు. రాష్ట్రానికి 950 కిలోమీటర్లు పొడవునా సముద్ర తీరం ఉందని, మత్స్య కారుల అభ్యున్నతికి వలలు పడవలు మత్స్య సంపద యోజన ద్వారా రాయితీలపై అందించడం తోపాటు తీరం పొడవునా జెట్టీలు, హర్బర్లు, లాండింగ్ సెంటర్లు నిర్మాణానికి ఇన్చార్జి మంత్రి గా తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ముమ్మిడివరం పి.గన్నవరం కొత్తపేట మండపేట రామచం ద్రపురం నియోజకవర్గాలలో ఆరో విడతలో 69 గ్రామాలకు చెందిన 23 వేల 450 మంది మత్స్యకారులకు నెలకు 11,500 చొప్పున 5 నెలల 15 రోజులకు గాను 148 కోట్ల 37 లక్షల, 18,500 రూపాయలను ఓఎన్జిసి అందించిన నష్టపరిహా రాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు వర్చువల్ విధానంలో జమ చేశారు. గనులు భూగర్భ, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాయితీలతో అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగపరుచుకుని జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్, స్థానిక ఎంపీ జి హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు అయితా బత్తుల ఆనం దరావు, వేగుళ్ళ జోగేశ్వర రావు చిన్న రాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం చిక్కాల రామచంద్రరావు ఆర్డీవోలు మల్లిబాబు, మాధవి, శ్రీకర్ స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యంతరంతో కత్తిపూడి గ్రామసభ వాయిదా

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 2024 సంవత్సరం వరకు ప్రతీ ఏటా ప్రతి ఆరు మాసాలకు ఒకసారి చొప్పున పంచాయతీలు గ్రామ సభలను నిర్వహించే పద్దతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెల్లు చీటీ రాసారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం హయాంలో ఇకపై ప్రతీ మూడు నెలలకు ఒక సారి చొప్పున మొత్తం నాలుగు గ్రామ సభలను విధిగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఐతే ఈ మేరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలకు స్థానిక జనసేన పార్టీల నుంచే అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామ సభలను పద్ధతి ప్రకారం కాకుండా తెలుగు దేశం పార్టీకి అనుకూలంగా నిర్వహిస్తున్నారన్న ప్రధాన ఆరోపణతో గ్రామ సభలను ప్రజా ప్రయోజన కరంగా పక్కాగా జరపాలని జనసేన కోరుతోంది. ఈ కోవలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఉదయం ప్రారంభించిన గ్రామ సభ నిర్వహణ తీరు తెన్నులపై కత్తిపూడి, నెల్లిపూడి గ్రామాల జనసేన పార్టీలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసాయి. దీంతో గ్రామ సభను సోమవారం నాటికి వాయిదా వేయవలసి వచ్చింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం నాటి గ్రామ సభకు గ్రామ ప్రజలు అందరూ విధిగా తరలి రావాలని స్థానిక పంచాయతీ గురువారం ఊరంతా మైక్ ప్రచారం ద్వారా దండోరా వేయించింది. పంచాయతీ ప్రజా ప్రతినిధులకు మాత్రం వ్యక్తిగతంగా ఆహ్వానాలు పలికారు. తీరా శుక్రవారం ఉదయం 10 గంటలకు గ్రామ సభను ప్రారంభించే సమయానికి పంచాయతీ అధికారులు తప్ప ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎవరూ హాజరు కాలేదు. ఇంతలో కత్తిపూడి స్థానికుడు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, నెల్లిపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) నేతృత్వంలో కార్యకర్తలు సభకు చేరుకుని ప్రజలు, ప్రజా ప్రతినిధులు లేని




గ్రామ సభ ఎందుకు, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మాదిరిగా కేవలం మీ అధికార్లతోనే సభను జరిపించేద్దాం అనుకుంటున్నారా, ఇప్పుడు ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కేవలం తెలుగు దేశం పార్టీ నేతలనే పిలిచి, జనసేన పార్టీ నేతలను ఎందుకు ఆహ్వానించ లేదంటూ నిలదీశారు. సభను తాత్కాలికంగా వాయిదా వేయండి. మరో రోజు అంతా పక్కాగా నిర్వహించండి అంటూ కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు వద్ద పట్టుపట్టారు. ఇంతలో 10 మంది ప్రజలు సభకు చేరుకున్నారు. పంచాయతీ పాలక వర్గాన్ని కలిసి వ్యక్తిగతంగా ఆహ్వానించాం. పక్కాగా దండోరా వేయించాం. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులూ, ప్రజలూ సభకు రాలేదు. వచ్చిన కొద్ది మంది కోసం అయినా సభను నిర్వహించాలి కదా. నేనొచ్చి రెండు నెలల కాలం అయింది. ఇక్కడి ఇదేం పద్దతో అర్థం కావడం లేదు. త్వరలో పరిస్థితిని చక్క దిద్దుతాం అంటూ కార్యదర్శి వివరణ ఇచ్చారు. జనసైనికులు సభ నుంచి వెళ్ళిపోగా సభ జరిపేందుకు తిరిగి ప్రయత్నించగా మళ్ళీ వచ్చిన జనసైనికులు సభ వాయిదాకు పట్టుబట్టారు. ఇంతలో సభకు చేరుకున్న సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ జనసైనికలను వారించి సభను సోమవారం నాటికి వాయిదా వేయించారు. తర్వాత ఉప సర్పంచ్ గౌతు సుబ్రహ్మణ్యం (నాగు) సభకు హాజరు అయ్యారు.

## డ్రై డే- ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న 104 సిబ్బంది



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలో ఈరోజు డ్రైడే- ఫ్రైడే కార్యక్రమం మండలం కేంద్రం, కూనవరం గ్రామంలో 104 సిబ్బందిపాల్గొనడం జరిగింది. 104 సిబ్బంది గ్రామంలోని డ్రైనేజీలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,ఎం ఎల్ హెచ్ పి పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రత్తయ్య, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



## ఎడిటర్ వాయిస్

# విద్యకు విఘాతం

దేశంలో నూరుశాతం అక్షరాస్యత సాధించటంపై పాలకులు ఏళ్ల తరబడి ఘనంగా మాట్లాడుతున్నా- ఇప్పటికీ కోట్లాదిమందికి విద్య అందని ద్రాక్షగానే ఉంది. పాలకుల చిత్తశుద్ధి లేమి, పోతపోసిన నిర్లక్ష్యం సామాన్యులకు చదువుని దూరం చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఈ సత్యాన్ని అనేక అధ్యయనాలూ, గణాంకాలూ వెల్లడి చేస్తున్నా కట్టుదిట్ట కార్యాచరణ చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. పట్టుదలతో పనిచేస్తున్న రాష్ట్రాల్లో తప్ప మిగతా అన్నిచోట్లా బడికి దూరమవుతున్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. తాజాగా వెలువడ్డ ఒక అధ్యయనంలో- కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు విద్యాభివృద్ధిలో ఉన్నత స్థానంలో ఉండగా, ఎన్డీఏ పాలనలోని బీహార్, అసోం, గుజరాత్, హర్యానా అట్టడుగున ఉన్నాయి. కేరళలో బాలురు, బాలికలు ప్రాథమిక విద్యలో ఎంతమంది చేరితే అంతమందీ మాధ్యమిక విద్యను పూర్తి చేస్తున్నారు. బీహార్లో 100 మందిలో 40.3 మంది మాత్రమే మాధ్యమిక విద్యను దాటుతున్నారు. హర్యానా, గుజరాత్, అసోం వంటి రాష్ట్రాలు 2019తో పోలిస్తే 2024 నాటికి దిగజారినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానం వైపు నడిపించే సాధనంగా విద్య తోడ్పడుతుంది. ఈ అవగాహన సమాజంలోని అన్ని తరగతుల్లోకి ప్రభవించినా- అనేకమందికి ఇప్పటికీ సామాజిక, ఆర్థిక కారణాలు విద్యను అందుకోవటానికి ఆటంకంగా ఉన్నాయి. వాటిని నిర్ద్వంద్వంగా దూరం చేసి, 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ నిర్బంధ విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. కానీ, చిత్తశుద్ధి లేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారవాద ఆర్థిక విధానాలను అవలంబించి, విద్యారంగాన్ని ప్రైవేటు బాట పట్టించాయి. నలభై ఏళ్ల క్రితం నిర్మించుకున్న ప్రభుత్వ విద్యారంగాన్ని ఏమాత్రం విస్తరించకుండా, ఉన్న విద్యాసంస్థలను నిర్వీర్యం చేశాయి. ఏళ్ల తరబడి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, మౌలిక వసతులు కల్పించకుండా సర్కారు బడులను బలహీనపర్చిబీ ప్రయివేటు, కార్పొరేటు విద్యాసంస్థల ఎదుగుదలకు కారణమయ్యాయి. అధ్యయన కమిటీలు, కమిషన్లు చేసిన సిఫార్సుల మేరకు కొన్ని కంటితుడుపు చర్యలు చేపట్టినా- బలహీనపర్చే కుట్రను కొనసాగిస్తూనే ఉన్నాయి. గత ముప్పరు ఏళ్లుగా ఏలికలు అనుసరించిన సంస్కరణలు యావత్తూ ప్రభుత్వ విద్యారంగానికి పాడె కట్టే దిశగానే సాగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏడాదికేడాది విద్యార్థి ప్రవేశాలు తగ్గిపోతుండడం నిర్వీర్య పర్వానికి ఆనవాలు. ఈ ఏడాది 1 %-% 10 తరగతుల మధ్య రెండు లక్షల మంది విద్యార్థులు బడికి దూరమయ్యారన్న లెక్క ఆందోళన కలిగించే పరిణామం. ప్రాథమిక పాఠశాలల్లోని 3 పైబడిన తరగతులను హైస్కూళ్లలో విలీనం చేయడం, ఉన్న ఫళాన ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దటం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవటం వంటి చర్యలన్నీ ఈ డ్రాపౌట్లకు కారణం. అంతకంతకూ పెరుగుతున్న కుటుంబ జీవన వ్యయాన్ని అందుకోవటానికి అల్పాదాయ కుటుంబాల్లోని 13 ఏళ్లు దాటిన పిల్లలు పనుల్లోకి మళ్లటం కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగానే కనిపిస్తోంది. బహుశా ఇలాంటి కారణాల వల్లనే మన రాష్ట్ర పాఠశాలల్లో సగటున రోజువారీ గైర్హాజరు 24.3 శాతంగా ఉంటోంది. నాలుగో వంతు విద్యార్థులు రోజూ బడికి రాలేని పరిస్థితి ఉన్నదంటే- మన విద్యాప్రమాణాల స్థాయి ఏమేరకు ఉన్నదో అర్థం చేసుకోవొచ్చు! మన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో 2021 - 22లో 45 లక్షల మంది విద్యార్థులు ఉంటే- ఆ సంఖ్య ఈ విద్యాసంవత్సరం 38 లక్షలకు పడిపోయింది. చదువుకోవటం అనేది ఆర్థికంగా కానీ, సామాజికంగా కానీ భారంగా మారినప్పుడు ఆ ప్రభావం ఎక్కువగా బాలికా విద్యపైనే పడుతోంది. దేశంలో ప్రతి ఐదుగురు అమ్మాయిల్లో ముగ్గురు మాత్రమే ఇంటర్మీడియట్‌లో అడుగు పెడుతున్నారు. వందమందిలో 40 మంది బాలికలు పదో తరగతితోనే చదువు ఆపేసి, పనుల్లో చేరటమో, వివాహబంధంలోకి వెళ్లటమో జరుగుతోంది. పాలకులు భేటీ బచావో అని నినాదాలతో హోరెత్తించటం కాదుబీ అమ్మాయిలను విద్యావంతులను చేయాలి. అందరికీ చదువు అందించటం తమ కనీస బాధ్యతగా గుర్తెరగాలి. 1966లోనే కొఠారి కమిషన్ సిఫార్సు చేసినట్టు జాతీయాదాయంలో ఆరు శాతాన్ని విద్యారంగానికి కేటాయించాలి. ఉదారవాద విధానాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వరంగ విద్యాసంస్థలను బలోపేతం చేయటం ద్వారానే అందరికీ విద్య అన్న విధానం ఫలిస్తుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మిట్టల్ కోసం విశాఖ స్టీల్‌ను బలి చేస్తారా?



టిడిపి కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దెబ్బ తీయటానికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తెర మీదకి తీసుకొచ్చిందనేది ముఖ్యమంత్రి ఇటీవలి ఢిల్లీ పర్యటన మరింత స్పష్టం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమిని గెలిపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని రక్షిస్తామని, వ్యూహాత్మక అమ్మకపు నిర్ణయం ఉపసంహరణ, సెయిల్‌లో విలీనం, సొంత ముడి ఇనుప గనులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు వాగ్దానమిచ్చారు. కూటమి గెలిచి ఆరు నెలలైనా ఏ ఒక్క దానిని కూడా నెరవేర్చకుండా చర్చలు, సంప్రదింపుల పేరుతో కాలయాపన చేయడం వెనుక మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయనే నిగూఢం బయట పడుతున్నది. ఇప్పుడు ఈ వాగ్దానాలు నెరవేర్చడం సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి లేదా సొంత ముడి ఇనుప గనులు కేటాయింపుకు, ప్రైవేటీకరణ ఉపసంహరణకు కేంద్ర బిజెపి ప్రభుత్వం అంగీకరించడంలేదనే సాకులు చెప్తున్నారు. అందుకే రూ.18 వేల కోట్ల ప్యాకేజీ కోసం ప్రయత్నం చేస్తున్నామనే ప్రచారానికి పూనుకున్నారు. ఈ అస్తుబిస్తు ప్యాకేజీ కూడా అతీగతీ లేదు. కర్ణాటకలో భద్రావతి వద్ద వున్న విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు, విస్తరణకు ఇద్దరే ఎంపీలు కలిగిన జె.డి(ఎస్) కేంద్ర బిజెపి పై వత్తిడి చేసి వారం క్రితం ఏకంగా రూ.15 వేల కోట్ల నిధులు మంజూరు చేయించుకోగలిగింది. అంతేగాక ఈ ప్లాంట్‌ని అమ్మేస్తాం లేదా మూసేస్తామని నిర్ణయించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చేతే దానిని ఉపసంహరింపచేశారు. పెండింగ్‌లో ఉన్న ముడి ఇనుప గనులను కూడా కేటాయించుకోగలిగింది. ఇది కేవలం 262 మంది ఉద్యోగులతో ఉన్న అతి చిన్న ప్రభుత్వ స్టీల్ ప్లాంట్. కానీ టిడిపి, జనసేన పార్టీలకు 21 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వీరి మీదే ఆధారపడి నడుస్తున్నది. ఇంతటి కీలక స్థానంలో ఉండి కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణను ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర కూటమి ప్రభుత్వం నీరుగారుస్తున్నదని అర్థమవుతున్నది. పైపెచ్చు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కేంద్ర బిజెపి వేటాడుతున్నది. అయినా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదు. విభజన చట్టం ప్రకారం కడపలో కేంద్ర ప్రభుత్వం స్టీల్ పరిశ్రమ పెట్టాలి. దీనిని గాలికొదిలేసి ఇప్పుడు మిట్టల్ వల్ల రాష్ట్రానికి ఏదో ఒరుగుతుందని, 20 వేల ఉద్యోగాలు వస్తాయని భజన చేస్తున్నారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. పూర్తిగా ఆటోమేషన్‌తో నిర్మిస్తారు. పర్యావరణం విధ్వంసమౌతుంది. అతి తక్కువ మందికి మాత్రమే ఉపాధి కలుగుతుంది. వచ్చే ఉద్యోగాలు 80 శాతం అతి తక్కువ వేతనాలతో, ఏ హక్కులు లేని కాంట్రాక్టు ఉద్యోగాలే. అవి కూడా స్థానికులకు ఇస్తారనే గ్యారంటీ లేదు. ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ స్టీల్ ప్లాంట్ తన టర్నోవర్‌లో 9.8 శాతం, సెయిల్ 11 శాతం కార్మికుల వేతనాలపై ఖర్చు చేస్తుంటే ఆర్సెలార్ మిట్టల్ మాత్రం టర్నోవర్‌లో కేవలం 1.02 శాతం మాత్రమే వేతనాలపై ఖర్చు చేస్తున్నారు. దీన్నిబట్టి మిట్టల్ ప్లాంట్‌లో ఎలాంటి ఉద్యోగాలొస్తాయో అర్థం చేసుకోవచ్చు. గత ఆరు నెలల్లో విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో చేయగలిగినవి ఏ ఒక్క సహాయం,ఖ సహకారం అందించలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి కొంతకాలం పాటు రాష్ట్ర జిఎస్‌టి మినహాయింపు ఇవ్వమని చంద్రబాబు నాయుడుని స్వయానా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకత్వం కోరినా అంగీకరించలేదు. కనీసం మారటోరియం ప్రకటించమని అభ్యర్థించినా అందుకూ తిరస్కరించారు. విద్యుత్ యూనిట్ రేటు రూ.8 నుండి తగ్గించమని విజ్ఞప్తి చేసినా అంగీకరించలేదు. కనీసం విద్యుత్ బిల్లుల చెల్లింపు గడువు సడలించమని కోరినా నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. విశాఖ స్టీల్ పట్ల టిడిపి, జనసేన కూటమి ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నది. మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సాగిలపడి కళ్ళు తిరిగిపోయే రాయితీలు ఇవ్వటానికి సిద్ధమైంది. రాష్ట్ర చరిత్రలో ఏ పరిశ్రమకూ ఇన్ని వేల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చిన దాఖలాలు లేవు. మొదటి దశలో 73 లక్షల టన్నుల సామర్థ్యంతో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ నిర్మాణంతో పాటు దీనికి అనుబంధంగా 5 బెర్త్‌లతో కూడిన పోర్టును కూడా నిర్మించబోతున్నామని మిట్టల్ యాజమాన్యం ప్రకటించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద ఈ పరిశ్రమకి విశాఖ స్టీల్ ప్లాంట్‌కి 35 కిలోమీటర్ల దూరంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్య పేట సముద్ర తీరం పక్కనే వేల కోట్ల విలువ గలిగిన 2700 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ఇస్తున్న భూమిని బ్యాంకుల్లో తనఖా పెట్టి వేల కోట్ల రుణాలు తీసుకోవటానికి అనుమతి ఇస్తున్నది. భూ బదలాయింపుకి మిట్టల్ యాజమాన్యం చెల్లించాల్సిన కోట్లాది రూపాయల రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీకి కూడా మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమ నిర్మాణ దశలోనూ, ప్రారంభమైన తరువాత 15 ఏళ్ల పాటు స్టీల్ ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వానికి జిఎస్‌టి చెల్లించకుండా మినహాయింపు ఇచ్చారు. దీనివల్ల రాష్ట్రం ఏడాదికి సుమారు రూ.2500 కోట్లు పన్ను ఆదాయం కోల్పోతుంది. పోర్టు ఎగుమతులు, దిగుమతుల మీద రావాల్సిన పన్నులకు కూడా మినహాయింపు ఇచ్చారు. యూనిట్‌ను రూపాయి చొప్పున 15 ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. వాస్తవంగా యూనిట్‌కి రూ.8 చెల్లించాలి. దీనివల్ల ఏడాదికి సుమారు రూ.1800 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి వస్తుంది. ఈ భారాన్ని ప్రజల మీద మోపనున్నారు. స్టీల్ ఉత్పత్తికి అవసరమైన నీటిని అతి తక్కువ ధరకు 15 ఏళ్ళు సరఫరా చేయనున్నారు. ఈ నీటిని కూడ ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సరఫరా అవుతున్న ఏలేరు కాలువ నుండి వస్తున్న నీటిని మిట్టల్ పరిశ్రమకి మళ్లించనున్నారు. వీటితో పాటు మిట్టల్ ప్లాంట్‌కి అవసరమైన ప్రధాన జాతీయ రహదారికి, రైల్వే లైన్‌కి అవసరమైన రహదార్లు, రైల్వే లైన్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో ఏర్పాటు చేయాలి. అందుకు అవసరమైన భూ సేకరణకు అయ్యే చెల్లింపులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. స్కిల్ డెవలప్‌మెంట్ పథకం కింద మిట్టల్ స్టీల్ కంపెనీల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి నెలకు రూ.6500 చొప్పున ఐదేళ్ళ పాటు చెల్లించటానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇవిగాక పెట్టుబడి రాయితీ కింద వివిధ రూపాల్లో వేల కోట్లు మిట్టల్‌కు సమర్పించబోతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కి దగ్గరలోనే మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌ను ఎందుకు నిర్మించాలని భావిస్తున్నారు? కేవలం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బ తీసి దక్షిణ భారతదేశంలో స్టీల్ మార్కెట్ మొత్తాన్ని తన వశం చేసుకోవడం కోసమే. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాతో పాటు మొత్తం 8 చోట్ల అత్యంత నాణ్యమైన ముడి ఇనుప గనులను కేంద్ర ప్రభుత్వం మిట్టల్ సంస్థకు కేటాయించింది. ఇప్పుడు ఈ ఖనిజాన్ని బైలదిల్లా నుండి విశాఖకు ఉన్న కె.కె లైన్ ద్వారా నిరాటంకంగా సరఫరా చేసుకోవడానికి అనువైన ప్రాంతం. అలాగే ముడి ఇనుప ఖనిజం సరఫరాకు బైలదిల్లా నుండి ఇప్పటికే విశాఖలో మిట్టల్‌కు ఉన్న స్టీల్ పెల్లెట్ ప్లాంట్‌కు పైప్‌లైన్ కూడా ఉంది. అతి తక్కువ రవాణా వ్యయంతో దిగుమతి చేసుకోవచ్చు. అలాగే చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రిని కలిసి మిట్టల్ ప్లాంట్‌కి ఖనిజాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా సరఫరా చేసుకోవటానికి రైల్వే వేగన్ అనుమతులు ఇవ్వాలని ప్రత్యేకంగా కోరారు. దీనివల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి ఛత్తీస్‌గఢ్ లోని బైలదిల్లా నుండి సరఫరా కావాల్సిన ముడి ఇనుప ఖనిజానికి తీవ్ర అవరోధం ఏర్పడవచ్చు. సరఫరాకు అవసరమైన రైల్వే వేగన్‌లు సకాలంలో సరఫరా చేయరు. దాంతో కర్ణాటక నుండి ఇనుప ఖనిజాన్ని రప్పించుకోవాల్సి వస్తుంది. ఒక టన్ను ముడి ఇనుముకు అదనంగా సుమారు రూ.1000 వ్యయాన్ని భరించాల్సి వస్తుంది. పైపెచ్చు ఈ ముడి ఇనుప ఖనిజం తక్కువ నాణ్యత కలిగినది. ఇప్పటికే సొంత ముడి ఇనుప గనులు లేకపోవడం వల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్ ఏడాదికి అదనంగా సుమారు రూ.3 వేల కోట్లు ముడి ఇనుప ఖనిజానికి చెల్లించాల్సి వస్తున్నది. ఈ పరిణామాల వల్ల ఉత్పత్తి వ్యయం భారీగా పెరుగుతుంది. ఉత్పత్తిపై కూడా కోతబడుతుంది. మార్కెట్‌లో స్టీల్‌ని అమ్ముకోలేని పరిస్థితి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు దాపురిస్తుంది. దీంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. చంద్రబాబు, పవన్ కూటమి బృందం కేంద్ర బిజెపి ప్రభుత్వంతో కలిసి దీనిని సాకుగా చూపి ప్లాంట్‌ని మిట్టల్‌కి అమ్మేయటానికో లేదా మూసివేతకో అనివార్యంగా పాల్పడతారనేది అక్షర సత్యం. మిట్టల్ యాజమాన్యం దీనినే కోరుకుంటున్నది. మిట్టల్ సంస్థకి విదేశాల్లో విస్తారంగా బొగ్గు గనులు కూడా ఉన్నాయి. కొత్తగా ప్లాంట్‌కి అనుబంధంగా నిర్మించబోతున్న పోర్టు ద్వారా అతి తక్కువ వ్యయంతో బొగ్గును కూడా విదేశాల నుండి దిగుమతి చేసుకోగలుగుతారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పన్నులు, విద్యుత్, నీటితోపాటు ఇతర అనేక వేల కోట్ల విలువ చేసే రాయితీలు ఉండనే ఉన్నాయి. వీటన్నిటి వల్ల మిట్టల్ విశాఖ స్టీల్ కంటే తక్కువ ధరకు స్టీల్‌ని మార్కెట్‌లో అమ్ముకోగలడు. దీంతో మొత్తం దక్షిణ భారత స్టీల్ మార్కెట్ మిట్టల్ పరమవుతుంది. ఈ వ్యూహం తోటే మిట్టల్ అనకాపల్లి జిల్లా నక్కపల్లి దగ్గరలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకుంటున్నారు. మిట్టల్ కోసం రూ.3 లక్షల కోట్ల విలువ కలిగి, 30 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తూ, లక్ష మందికి పైగా జీవనాధారంగా, రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.2500 కోట్లు పన్నులు చెల్లిస్తూ ఉత్తరాంధ్రకు వెన్నుదన్నుగా ఉన్న విశాఖ స్టీల్‌ను నిలువునా ముంచేయటానికి బిజెపితో కలిసి టిడిపి, జనసేన కలిసి కుట్ర పన్నటం తెలుగు ప్రజలకు ద్రోహం చేయడమే. ఈ ద్రోహాన్ని ఇప్పటికైనా వీడాలి. ప్రస్తుత 73 లక్షల టన్నుల నుండి మరో 150 లక్షల టన్నుల సామర్థ్య విస్తరణతో పాటు అదనంగా ఇంకో 50 వేల మందికి ఉపాధి కల్పించగలిగే అవకాశం వున్న మన విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం, సొంత ముడి ఇనుప గనులు లేదా సెయిల్‌లో విలీనం చేయటం, అప్పులపై మారటోరియం, రూ.20 వేల కోట్ల నిధుల సాధన కోసం చిత్తశుద్ధితో కేంద్ర బిజెపితో టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం పోరాడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు.

## హెల్త్ వాయిస్

# ఆలివ్‌తో అలుపెరుగని శృంగారం!



కొన్ని కొన్ని విషయాలు మన చుట్టూనే జరుగుతుంటాయి. కానీ, వాటి లోతుపాతులు తెలిస్తే.. ఆశ్చర్యం వేస్తుంది. కొన్ని కొన్ని విషయాలు మన చుట్టూనే జరుగుతుంటాయి. కానీ, వాటి లోతుపాతులు తెలిస్తే.. ఆశ్చర్యం వేస్తుంది. కరోనాకు ప్రపంచం మొత్తం కుమిలిపోయి.. కదిలిపోయిన క్షణంలో భారత దేశం వంటిల్లు చూపించింది. వంటింట్లో నిత్యం వాడుకునే తాలింపు సామాన్లు కరోనాకు దీటైన వైద్యంగా ప్రచారంలోకి వచ్చాయి. పనిచేశాయి కూడా! ఇప్పుడు ఆలివ్ నూనె వ్యవహారం కూడా అలానే ఉంది. తాజాగా చేసిన పరిశోధనల్లో ఆలివ్‌లో శృంగార రహస్యం ఒకటి బయట పడింది. నిజానికి ఆలివ్ నూనెను ఎగువ మధ్యతరగతి కుటుంబాల్లో నిత్యం వంటలకు వినియోగిస్తారు. లీటరు 400 నుంచి 800 రూపాయల మధ్య దొరుకుతోంది. దీనిలోనూ అనేక గ్రేడ్‌లు ఉన్నాయి. సాదారణంగా కొలెస్ట్రాల్ ప్రాబ్లం ఉన్నవారు, రక్త ప్రసరణలో ఇబ్బందులు ఉన్నవారికి వైద్యులు కూడా ఆలివ్ నూనెను సిఫారసు చేస్తారు. అయితే.. ఈ ఆలివ్ నూనె పని ఇక్కడితోనే ముగిసిపోలేదు. తాజాగా ప్రపంచ ప్రఖ్యాత ఏథెన్స్ విశ్వవిద్యాలయం(గ్రీస్ దేశంలో ఉంది) ఓ సంచలన విషయాన్ని తేల్చి చెప్పింది. ఈ విశ్వవిద్యాలయం పరిశోధకులు ఆలివ్ నూనెపై జరపిన పరిశోధనల్లో ఈ నూనెకు శృంగారాన్ని ప్రేరే పించే అద్భుత లక్షణం ఉన్నట్టు గుర్తించారు. అంతేకాదు.. వీర్య కణాల వృద్ధి, పురుషాంగ స్తంభనలపై కూడా ప్రభావం చూపుతుందని తెలిపారు. ఆలివ్ నూనెను ఆరు మాసాల పాటు వినియోగించి.. వీర్య కణా ల వృద్ధిని గుర్తించినట్టు పేర్కొన్నారు. వారానికి 8-10 టీ స్పూన్ల ఆలివ్ నూనెను తీసుకుంటే.. మేనిఛాయ తోపాటు.. శృంగార పరమైన కోరికలు.. వీర్య వృద్ధి పెరుగుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. అంతేకాదు.. పది వయాగ్రా టాబ్లెట్లు వేసుకుంటే వచ్చే శృంగార శక్తి.. 5 చెంచాల ఆలివ్ నూనెకు సమానమ ని ఏథెన్స్ పరిశోధకులు వెల్లడించారు. దీనిని అన్ని కోణాల్లోనూ పరిశోధించినట్టు వెల్లడించారు. అలెపెరుగని శృంగారం కోరుకునేవారు ఆలివ్ నూనెను వినియోగించడం ద్వారా సక్సెస్ కావొచ్చని కూడా పేర్కొన్నారు. ఇది పురుషుల్లోనే కాకుండా.. మహిళలపైనా ప్రభావం చూపుతుందని వెల్లడించడం విశేషం.

## విద్యా వాయిస్

### కెనడాలో భారతీయ విద్యార్థులకు

# డేంజర్ బెల్స్!



భారతీయులు గత కొన్నేళ్లుగా కెనడాకు ఎక్కువగా వెళ్తున్నారు. ముఖ్యంగా అమెరికాకు వెళ్లాలనుకునేవారికి త్వరగా వీసాలు లభించకపోవడంతో ప్రత్యామ్నాయంగా కెనడాను ఎంచుకుంటున్నారు. అమెరికా, కెనడా రెండూ సరిహద్దు దేశాలు. అంతేకాకుండా ప్రపంచంలోనే వైశాల్యంపరంగా రెండో పెద్ద దేశం కెనడా. అక్కడ వివిధ రంగాల్లో మానవ వనరుల కొరత విపరీతంగా ఉంది. కావాల్సినంత భూమి ఉన్నా అందుకు తగ్గ జనాభా లేరు. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా పెద్ద సంఖ్యలో వలసలను ఆ దేశం ఆహ్వానించింది. కెనడా ఆహ్వానాన్ని అప్పట్లో అందరిలాగే భారతీయులు అందిపుచ్చుకున్నారు. భారీగా కెనడాకు వెళ్లారు. ముఖ్యంగా ఉన్నత విద్య కోసం ఆ దేశానికి వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య పెరిగింది. ప్రపంచంలోనే టాప్ 200 విశ్వవిద్యాలయాల్లో కొన్ని కెనడాలో కూడా ఉన్నాయి. ఇంగ్లిష్ స్పీకింగ్ కంట్రీ కావడం, అమెరికా పక్కనే ఉండటం వంటి కారణాలతో ఇతర దేశాలతో పోలిస్తే కెనడాకు వెళ్లే భారతీయుల సంఖ్య భారీగా పెరిగింది. అందులోనూ అమెరికా వీసా దక్కనివారు ముందు కెనడాకు వెళ్తే అక్కడి నుంచి అమెరికా వెళ్లడం సులువుతుందని కెనడాను ఎంచుకుంటున్నారు. అయితే ఈ వలసలు ఇటీవల కాలంలో ఎక్కువ కావడం, కొన్ని చోట్ల కెనడియన్ల కంటే ఎక్కువ సంఖ్యలో విదేశీయులు ఉండటం వంటివి తలెత్తాయి. ముఖ్యంగా వలసలు ఎక్కువ కావడంతో గృహాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో ఇళ్ల ఖర్చు భారీగా పెరిగిపోయింది. దీంతో స్థానిక కెనడియన్లు భగ్గుమన్నారు. వలసల వల్ల కెనడియన్లు వెనుకబడిపోతున్నారని, ఉద్యోగాల్లోనూ వలస వచ్చినవారికే ప్రాధాన్యత లభిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇళ్ల కోసం గతంతో పోలిస్తే భారీగా వెచ్చించాల్సి వస్తోందని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో ఇటీవల కెనడా వలసలపై ఆంక్షలు విధించింది. విదేశీ విద్య కోసం విద్యార్థులకు వీసా ఫీజులను పెంచింది. అంతేకాకుండా వారి బ్యాంకు ఖాతాల్లో కనీసం ఉండాల్సిన ఆర్థిక నిల్వలను కూడా భారీగా పెంచింది. అలాగే వలసలను తగ్గించడమే లక్ష్యంగా కొత్త ఇమ్మిగ్రేషన్ పాలసీని తీసుకొచ్చింది. దీంతో కెనడాలో ఉంటున్న వివిధ దేశాల ప్రజలకు, విద్యార్థులకు కొత్త కష్టం వచ్చిపడింది. ముఖ్యంగా కెనడాలో ఉంటున్న విదేశీయుల్లో అత్యధికం భారతీయులే. అలాగే అక్కడ విద్యనభ్యసిస్తున్నవారిలో భారత విద్యార్థులే ఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ఇప్పుడు ఆ దేశాన్ని వీడాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

# యూరిక్ యాసిడ్‌ను ఇట్టే తొలగించే ఆకు

చెడు అలవాట్లు, బిజీ లైఫ్ స్టైల్, డ్రింక్స్ ఇలా ఎన్నో కారణాలవల్ల మన శరీరంలో అనేక రసాయనాలు పెరిగిపోతున్నాయి. అలాంటి వాటిలో ఒకటి యూరిక్ యాసిడ్. ప్రస్తుతం ఉన్న హడావిడి జీవనశైలి, అస్తవ్యస్తమైన ఆరోగ్యపు అలవాట్ల కారణంగా 30 సంవత్సరాల దాటకముందే ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టూ ముడుతున్నాయి. పైగా మనం తీసుకునే ఆహారంలో ఎటువంటి పౌష్టిక విలువలు, విటమిన్స్ శరీరానికి అందడం లేదు. చెడు అలవాట్లు, బిజీ లైఫ్ స్టైల్, డ్రింక్స్ ఇలా ఎన్నో కారణాలవల్ల మన శరీరంలో అనేక రసాయనాలు పెరిగిపోతున్నాయి. అలాంటి వాటిలో ఒకటి యూరిక్ యాసిడ్. ఇది మన శరీరంలో పెరగడం వల్ల కీళ్లవాతం వస్తుంది. 40 సంవత్సరాలు కూడా రాకముందే 4 అంతస్తులు ఎక్కడానికి మోకాళ్లు పట్టేసుకుంటారు. మన శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి 7.0 mg/dl కంటే అధికంగా ఉంటే అది కీళ్లలో స్ఫటికం రూపంలో పేరుకుపోతుంది. దీంతో కాస్త నడిచినా నొప్పి రావడం, కాళ్లు చేతులు వాయడం, రాత్రులు కాళ్ల నొప్పులకు నిద్ర పట్టకపోవడం మనం గమనించవచ్చు. ఇంటి వద్ద ఓ చిన్న చిట్కా వైద్యం చేస్తే సరిపోతుంది. శరీరంలో ఎక్కువ మోతాదులో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్ తొలగించడానికి కాస్త తమలపాకులు ఉంటే సరిపోతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్స్, కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ఇవి మన శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని,యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

**తమలపాకు ఎలా వాడాలి?:** అయితే తమలపాకుల కోసం మీరు కిళ్ళీలు తినాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వాటి వల్ల పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదు. భోజనం తిన్న తర్వాత ఫ్రెష్ గా రెండు తమలపాకులను కాస్త తేనెలో



ముంచుకొని నమిలితే సరిపోతుంది. లేదా రెండు తమలపాకులను సన్నగా తరిగి వేడి నీటిలో మరిగించి గోరువెచ్చగా అయిన తర్వాత ఆ నీటిలో కాస్త తేనె కలుపుకొని తాగవచ్చు. ఇలా చేయడం వల్ల మీ యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గడమే కాదు శ్వాసకోశ సంబంధిత సమస్యలు కూడా దూరం అవుతాయి. జీర్ణక్రియ మెరుగుపడడంతో పాటు, మెటబాలిజం పెరిగి శరీరంలో పేరుకుపోయిన కొవ్వు నిల్వలు కూడా కరుగుతాయి.



### బిజెపి మండల అధ్యక్షుడు ఊటా వీరబాబుని జడ్పీహెచ్ఎస్ సిబ్బంది మర్యాదపూర్వక కలయిక

**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఇటీవలే నూతనంగా భారతీయ జనతా పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షులిగా ఎన్నికైన ఊటా వీరబాబుని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న రామ్మోర్తి మరియు పాఠశాల సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రామకుర్తి నాగబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



### ఎక్సైజ్ దాడుల్లో నాటు సారాయి విక్రేత అరెస్ట్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ నార్త్ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలోని కాకినాడ రూరల్ మండలం గుత్తుల వారి పాలెం గ్రామంలో ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ ఎం వి వి బి కుమార్ ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో గుత్తులవారిపాలెంకు చెందిన ఒక స్త్రీని సారాయితో పట్టుకున్నారు. వివరాల ప్రకారం కాకినాడ రూరల్ మండలంలోని గుత్తులవారిపాలెం కు చెందిన కొప్పిశెట్టి వెంకట లక్ష్మి (41) వయసుగల శ్రీ సారాయి అమ్ముతుండగా 10 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు సీఐ కె రామ్మోహనరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ ఎంవివి వి.కుమార్, హెడ్ కానిస్టేబుల్ వి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ కె జ్యోతి పాల్గొన్నారు.



## ప్రజలకు చెప్ప(లే)కుండానే
# శంఖవరం గ్రామ సభ సరి ..!

- ప్రజలను ఆహ్వానించ కుండానే నిర్వహణ - గ్రామ ప్రజలనే దొంగ దెబ్బ కొట్టిన గ్రామ సభ - కొందరు ప్రభుత్వ అధికార్లనూ పిలవలేదు - నెపం ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంటుపై నెట్టారు - 8 శాఖల ఉప సిబ్బందితోనే సమీక్ష సరి - మూడు నెలల అభివృద్ధిని నివేదించని కార్యదర్శి - 30 మంది సిబ్బందితో గంటలో సభ సమాప్తం - వచ్చే దఫా నుంచి పక్కాగా నిర్వహిస్తారట

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామ ప్రజలను, కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అసలు ఆహ్వానించ కుండానే, కేవలం 8 వివిధ ప్రభుత్వ శాఖల క్రింది స్థాయి సిబ్బందితో కేవలం 1 గంట సమయం పాటే సమీక్షించి గ్రామ సభ అయిందనిపించారు. కేవలం 8 శాఖల ఉప సిబ్బందితోనే సమీక్షించిన కార్యదర్శి తాను మాత్రం ఎందుకో గాని అసలు గ్రామ సభ ఎజెండాను, పంచాయతీ తరఫున మూడు నెలల కాలపు ఆదాయం, వ్యయాలను వెల్లడించనే లేదు. గత సమావేశంలో గ్రామ సభ దృష్టికి వచ్చిన సమస్యలపై తీసుకున్న చర్యల నివేదిక ఏమిటో కూడా గ్రామ సభకు నివేదించ కుండానే చేతులు దులిపేసుకున్నారు. గ్రామ సభకు ప్రజలు ఒక్కరు కూడా రాక పోవడానికి ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంటు కారణమని అతనిపై నెపం నెట్టారు. గ్రామ సభకు ప్రజలను ఆహ్వానించమని ఫీల్డ్ అసిస్టెంటుకు పురమాయించామని, అతను చెప్పలేదని ప్రకటించారు. పైగా వచ్చే దఫా నుంచి మాత్రం గ్రామ సభలను పక్కాగా నిర్వహిస్తామని తెలివిగా గ్రామ సభకు సంజాయిషీ ఇచ్చారు. 50 మంది సిబ్బందితో 11 గంటలకు గ్రామ సభను ప్రారంభించి 12 గంటకు ముగించేసారు. ఏ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోరి గ్రామ సభలను సంవత్సరానికి రెండు సార్లు నుంచి నాలుగు సార్లు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశించారో ఆ ఆదేశాలను,



గ్రామ ప్రజలనూ దొంగ దెబ్బ కొట్టి చరిత్రలో చిర స్థాయిగా నిలిచే పోయే ఓ గొప్ప చారిత్రాత్మక గ్రామ సభ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం పంచాయతీలో గురువారం జరిగింది. మూడు నెలల గ్రామ పంచాయతీ అభివృద్ధిని ప్రజలకు వివరించే గ్రామ సభ నిర్వహణా తీరు తెన్నులు ఇలా ఉన్నాయి. గ్రామ సర్పంచ్ బందిలి గన్నియ్యమ్మ గైర్హాజరుతో ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి కుసిరెడ్డి అప్పలరాజు 11 గంటలకు గ్రామ సభను ప్రారంభించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. పెళ్ళికి వధూవరులు తప్ప పేరంటాళ్ళు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా వచ్చారన్న సామెతలాగ ఈ గ్రామ సభకు అసలు ప్రజలే హాజరు కాలేదు.

## ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో
# మత్స్యకారులకు ఓఎన్జిసి నష్టపరిహారం పంపిణీ

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా మండల పరిధి కోరింగ గ్రామం జాతీయ రహదారి సమీపంలో మత్స్యకారులకు ఓఎన్జిసి నష్టపరిహారం సభ ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో సవ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, రాష్ట్ర మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటగా మంత్రులు జ్యోతి ప్రజ్వల న చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ మత్స్యకార సోదరులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఓ ఎన్ జి సి ద్వారా వేటవిరామం వల్ల కలిగిన నష్టానికి మత్స్యకార సోదరులకు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాష్ట్ర మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు,



కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, యనమల రామకృష్ణుడు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రెడ్డి సుబ్రమణ్యం, స్థానిక తాళ్ళరేవు మండల నాయకులు శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, కట్టా త్రిమూర్తులు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారి పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వంవాయిస్ న్యూస్.** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రోడ్ల పనులు మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు, వేములపాలెం, పెద్దిపాలెం, ఉత్తరకంచి గ్రామాల్లో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని ఆక్సిజన్ ప్లాంట్, వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డా. ఎస్.స్వప్న,



ప్రత్తిపాడు సీహెచ్సీ వైద్య అధికారి డా.డి. సౌమ్య మైకెల్, ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్. కుమార్‌బాబు, ఏపీఎం ఎస్ఐడిసి ఈఈ సీహెచ్. రత్నం రాజు, పెద్దిపాలెం పీహెచ్సీ వైద్య అధికారి డా.యశస్వీ కొండేపూడి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సత్యప్రభకి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ స్వప్న



**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభని మర్యాద పూర్వకంగా కలిసి తుని ఏరియా హాస్పిటల్ చీఫ్ సూపరిం టెండెంట్ మరియు డిసిహెచ్ఎస్ డాక్టర్ స్వప్న పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్నని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభినందనలు తెలిపారు.

### నేటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
## మధ్యాహ్న భోజనం ప్రారంభం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే ఎస్ ఎస్ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని,డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభరాజా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు చెప్పి తూచా తప్పకుండా కళాశాలకు ప్రతిరోజు పంపించాలని, విద్యార్థులు చదువులు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

- జిల్లా వయోజన విద్యాధికారి ఎ.వెంకటరమణ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా వయోజనులు, స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు, ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్‌మన్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కాకినాడ జిల్లా వయోజన విద్యాధికారి, నోడల్ ఆఫీసర్ ఎ.వెంకట రమణ కోరారు. భారత దేశ తొట్ట తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయ్ పూలే జయంతి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మండల మహిళా సమాఖ్య ఏపిఎం. వినకోటి శ్రీనివాస్ అధ్యక్షతన "ఉల్లాస్" (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) పథకంలో వయోజనులకు ఉచితంగా విద్యా భోధన చేసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద ఉపాధ్యాయులకు అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎ.వెంకట రమణ ప్రసంగించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. వయోజన విద్య ప్రయోజన విద్య నినాదంతో వయోజన విద్యాభ్యాసన ఆసక్తి కలిగిన వారు అందరికీ అనుకూలమైన సమయంలో నిర్ణీత ప్రదేశంలో అభ్యాసన పుస్తకాల ఆధారంగా రోజుకు రెండు గంటల పాటు విద్యా బోధన చేయాలని సూచించారు. సాయంత్రం అంగన్‌వాడీ భవనాల్లో తరగతులు నిర్వహించాలని, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సెక్రటరీ నోడల్ అధికారిగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామాల వారీగా అక్షరాస్యతా



లక్ష్యాలను నిర్దేశించి, అంగన్‌వాడీ, సామాజిక భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణను ఇవ్వాలని కోరారు. మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. వీఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. నేర్చుకునేవారి పేర్లను ఉల్లాస్ యాప్ లో వాలంటీర్ టీచర్లు నమోదు చేయాలని చెప్పారు. అనంతరం వాలంటీర్ టీచర్లకు అభ్యసన పుస్తకాలను, గోడ ప్రచార పత్రాలను అందజేశారు. గ్రామాల్లోని మహిళలు అందరూ సాధికారతను సాదించడంలో తమ వంతు కృషి చేసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద ఉపాధ్యాయులను మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎస్.ఎస్.శర్మ అభినందించారు. మహా నాయకురాలు సావిత్రీబాయ్ పూలే విద్యా సేవలను స్మరించుకుంటూ సాయంత్రం 4 గంటల వరకూ జరిగిన ఈ కార్యక్రమంలో సిసీలు. ఎన్.పి.లత, అల్లూరి వెంకట రమణ, డి.ఎన్.పి. లత, అకౌంటెంట్ గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిషేధిదాం.. మాదక ద్రవ్యాలు అరికడదాం



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండల కేంద్రంలోని చినార్కూరు పంచాయతీ లోని సచివాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు బాల్య వివాహాలు నిషేధిదాం -మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ఏ విధంగా సమాజ భాగస్వామ్యం తీసుకోవాలనే ఆలోచనలో భాగంగా చినార్కూరు సచివాలయంలోని యువతి యువకులతో మరియు గ్రామస్తులతో అవగాహన సదస్సు చినార్కూరు పంచాయతీ మహిళా పోలీస్ రమ్య అధ్యక్షతన జరిగింది.ఈ అవగాహన సదస్సులో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్, కూనవరం పోలీస్ శాఖ అధికారులు, సచివాలయం సెక్రటరీ, వి.ఆర్.ఒ మరియు టీచర్స్, గ్రామ పంచాయతీ పెద్దలు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడానికి గ్రామస్థుల సహకారం తప్పని సరిగా ఉండాలని, అలాగే బాల్య వివాహాలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరం అని,నేటి సమాజంలో యువత తమ బంగారు భవిష్యత్ ను చేతులు ఆరా పాడు చేసుచేసుకోవడం జరుగుతుందని,మాదక ద్రవ్యాలను,డ్రాగ్స్ మరియు గాంజాయి లాంటి చెడు అలవాట్లకు దూరంగా యువతి యువకులు ఉండాలని,18 సంవత్సరాలు నిండకుండానే కొంత మంది సహా జీవనం సాగిస్తున్నారని, చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వల్లన వారికి పుట్టబోయే బిడ్డలు రక్తహీనతతో పుట్టే అవకాశం ఉందని తెలిపారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి పూలె జయంతి

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం చరిత్ర అధ్యాపకులు బి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ప్రిన్సిపాల్ యం. శేఖర్ విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మహిళా అధ్యాపకులందరికి సావిత్రి బాయి పూలే మార్గదర్శి అని ఆమె జన్మదినాన్ని రాష్ట్ర మహిళా దినోత్సవంగా జరుపుకోవడం చాల సంతోషకరమైనదనీ తెలిపారు.రాజనీతి శాస్త్ర ఉపాధ్యాయని యస్.అప్పనమ్మ మాట్లాడుతూ భారత దేశంలో సావిత్రి బాయి పూలే మహిళ విద్య కోసం అనేక అవమానాలు పొందిన మహనీయురాలని తెలిపారు. చరిత్ర పుటల్లో సావిత్రిబాయి పూలే స్థిర స్థాయిగా నిలిచిన విజ్ఞాన సరస్వతి అని చరిత్ర అధ్యాపకుడు బి.శ్రీనివాసరావు కోనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకటరావు, ఆర్.సిహెచ్. నాగేశ్వరావు, జి.హారతి, కె.శైలజ, డాక్టర్. వై.పద్మ, కె.శకుంతల,. జి.సాయికమార్, యన్. రమేష్ తదితర అధ్యాపక, అధ్యాపకేతం సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




### ప్రతినెలా మొదటి శుక్రవారం 104 సేవలు వినియోగించుకోవాలి

- డాక్టర్ కె.సునీల్

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలో, ప్రతినెలా మొదటి శుక్రవారం రోజున గ్రామంలో104 సేవలును గ్రామస్తులందరూ తప్పనిసరిగా వినియోగించుకొని, ప్రజలు తమ ఆరోగ్యాన్ని మంచిగా ఉంచుకోవాలని డాక్టర్ సునీల్ తెలిపారు. శీతాకాలం కారణంగా జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల వలన వచ్చే ఇబ్బందుల నుండి ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ క్యాంపు కార్యక్రమంలో వృద్ధులు, మహిళలు వారి సమస్యలుకు తగిన వైద్యం తగిన మందులు



తీసుకున్నారు. ఈ క్యాంపు కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రత్తయ్య, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## రాజమహేంద్రవరం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా సుబ్బారావు బాధ్యతలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గా ముత్యాల సుబ్బారావు డిప్యూటేషన్ పై శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.

సుబ్బారావు ముందుగా తన జాయినింగ్ పత్రాలను జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బి.శశాంకను కలసి అందజేశారు. ఇప్పటివరకు అమలాపురం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉన్న సుబ్బారావు రాజమహేంద్రవరం డిప్యూటేషన్ పై రావడంతో ఆ స్థానంలో ఇప్పటివరకు రాజమహేంద్రవరం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన రమేష్ అమలాపురం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గా డిప్యూటేషన్ పై బదిలీ అయ్యారు.

## కరాటే విజేతలకు బహుమతులు అందించిన తెల్లమేకల సూర్యకృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కవలగొయ్యి గ్రామంలో ఎలైట్ కరాటే క్లబ్ నిర్వహించిన కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు హుకుంపేట పి.ఎ.సి.ఎస్.మాజీ ఉపాధ్యక్షులు తెల్లమేకల సూర్యకృష్ణ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు, బెల్టులనుఅందచేశారు.అనంతరం కోచ్ పంచకట్ల శ్రీనివాసులును అభినందించారు.ఈనెల ఐదో తేదీన భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనే పంచికట్ల చిన్నాను ఈసందర్భం గా అభినందించారు. కార్యక్రమం లో చిన్నారులకు బుక్స్, పెన్నులు, బహుకరించారు. కార్యక్రమంలో శివలాల్,గుజరియో అసోసియేషన్ అధ్యక్షులు రామ్మూర్తి రాజు,కార్యదర్శి హని తదితరులు పాల్గొన్నారు.



# పేపరుమిల్లు కార్మికులకు న్యాయం చేస్తాం..

## స్పష్టమైన హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు



**వారికి అన్యాయం జరగనివ్వం**
**కార్మికుల సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**స్పందించిన చంద్రబాబు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి పేపరుమిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వబోమని, వారికి న్యాయం చేస్తామని సిఎం నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. మిల్లు కార్మికుల సమస్యను రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శుక్రవారం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అధ్యక్షతన సీఎం చంద్ర బాబు దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికి స్పందించిన చంద్రబాబు సమస్య ఏమిటని ఇప్పటికి ఎన్ని అగ్రిమెంట్లు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడిగారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరిస్తూ 2019లో టిడిపి హయాంలో పేపరుమిల్లు కార్మికులకు రూ.9 వేలకు మంచి వేతన ఒప్పంద అగ్రిమెంటు చేశామని, తర్వాత అధికారంలోకి వచ్చి న వైసీపీ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై ఐదేళ్ళుగా కాలయాపన చేస్తూ అగ్రిమెంటు చేయలేదని దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని సీఎం చంద్రబాబుకు వివరించారు.
దీనికి స్పందించిన చంద్రబాబు మాట్లాడుతూ మిల్లు కార్మికులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని వారికి న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీనిపై మంత్రి కందుల దుర్గేష్,మిగతా ఎమ్మెల్యేలు కూడా సూచనలు చేశారు. త్వరలో సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు.చంద్రబాబునాయుడు ని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

## సైన్స్ ఒలింపియాడ్ లో శ్రీ మహతి విజయభేరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** అత్యంత ప్రతిష్టాత్మక ప్రతిభా పరీక్ష అయిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో తమ విద్యార్థులు నేషనల్ మరియు ఇంటర్నేషనల్ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించాలని కాటవరం శ్రీ మహతి హై స్కూల్ కరస్పాండెంట్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షలో శ్రీ మహతి స్కూల్ విద్యార్థులు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం నేషనల్ మరియు ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్స్ 45 సాధించారని మరియు 34 మంది విద్యార్థులు లెవెల్ టు కి ఎంపిక అయ్యారని మరియు ఇంటర్నేషనల్ టెస్ట్ 9వ ర్యాంకును ఆరుగురు విద్యార్థులు సాధించారని, ఐ ఐ టి ఎకనామిక్ డైరెక్టర్ ఎ.రాంప్రసాద్ విలేకరులకు తెలియజేశారు. ప్రతి సంవత్సరం తమ విద్యార్థులు వరుసగా అన్ని క్యాంపిటేటివ్ మరియు ఒలింపియాడ్ మరియు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో తమ విద్యా సంస్థను ప్రథమ స్థానంలో నిలబెడుతున్నారని వివరించారు. ఈ మహతి స్కూల్ ఐఐటి ఎన్ ఈ టి ఫౌండేషన్ ప్రోగ్రాం వల్ల ఈ విజయాలు సాధ్యమ య్యాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపా ధ్యాయులను మేనేజ్మెంట్ అభినందించారు.

## సావిత్రీబాయి పూలే ప్రపంచానికే ఆదర్శం

### - జయంతి సభలో మార్గాని నాగేశ్వర రావు ఘన నివాళి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సావిత్రీబాయి పూలే గొప్ప మహిళామూర్తి, భారతదేశ తొలి గురువు..ఆమె ప్రపంచానికే ఆదర్శమూర్తి అని ఉభయ రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నగరంలోని వీ.ఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల వైఎస్ఆర్సిపి సిటీ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఈ సంద ర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతీరావు పూలే తన భార్యకు విద్యను నేర్పించి, సావిత్రీబాయి పూలే ద్వారా తోటి మహిళలకు విద్యను అందించే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలి గా కీర్తిగడించారన్నారు.



సమాజంలో సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఎందరో మహిళలు విద్యారంగం లో ప్రతిభావంతులై ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి అప్పారావు, సంకిశ భవాని ప్రియ, అనంతలక్ష్మి,గణేష్,కట్ట వెంకటేష్,కొర్నాని అనుయాదవ్, కృష్ణవేణి,సత్య కుమారి తదితరులు పాల్గొని సావిత్రీబాయి పూలేకు నివాళులర్పించారు.

# ఆగని అక్రమ కలప వ్యాపారం

**బహిరంగంగానే వాహనాలపై తరలింపు**
**సంబంధిత అధికారులకు సవాలుగా మారిన కలప మాఫియా ఆగడాలు**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో కలప అక్రమ వ్యాపారులు బహిరంగముగానే వాహనాలపై కలపను రవాణా చేస్తున్నారు. దేవీపట్నం మండలం నుంచి ఇతర మార్గాలలో సీతానగరం మండలంలో నుండి కలప రవాణా అవుతుంది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకునే స్థితిలో లేరనే భావన ప్రజల్లో ఉంది. శుక్రవారం ఉదయం రాపాక మీదుగా అనుమతులు లేకుండా అక్రమంగా కలప వాహనంపై తరలిపోతుంది. సిండికేట్ గా కోట్ల రూపాయల అక్రమ కలప వ్యాపారం సాగుతుందని అంచనా.కలప స్మగ్లర్ల మాఫియా ఆగడాలు సంబంధిత శాఖలకు సవాలుగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ కలప వ్యాపరులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కూటమి తెచ్చిన ప్రభుత్వ ఇసుక పాలసీకి తూట్లు

**వంగలపూడి ఇసుక ర్యాంపులో ఓ ప్రబుద్ధుడి చేతివాటంపై ఆరోపణలు**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీలో మార్పులు చేసింది. ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, వ్యక్తిగత, స్థానిక అవసరాలకు ప్రజలు ట్రాక్టర్ల ద్వారా కూడా ఇసుకను తీసుకెళ్లవచ్చనంటూ గనులశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఇసుక పాలసీ ప్రకారం నూతన విధానంలో కేవలం ఎద్దుల బండి ద్వారా మాత్రమే స్థానిక అవసరాలకు ఇసుక తీసుకెళ్లే అవకాశం ఉన్నపటికీ కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ ఎద్దుల బండితోపాటు ట్రాక్టర్ ద్వారా కూడా గ్రామీణ ప్రజలు ఇసుకను తీసుకెళ్లవచ్చని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే, కూటమి సర్కారు ప్రకటించిన ఇసుక పాలసీలో అధికారులు కేంద్ర పర్యావరణ మార్గదర్శకాలను పాక్షికంగా చేర్చారు. గ్రామ పంచాయతీ పరిధిలో వ్యక్తిగత,సామాజిక,స్థానిక అవసరాల కోసం కేవలం ఎద్దుల బండిద్వారా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తీసుకెళ్లవచ్చని మాత్రమే పేర్కొన్నారు. ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లే అవకాశాన్ని ఆయా నిర్మాణదారుడు కి పంచాయతీ కార్యదర్శి అనుమతితో మాత్రమే కావలసిన ఇసుకను ఉచితంగా అందించే విధంగా ప్రభుత్వం సన్నాహాలు చేసింది. గత ప్రభుత్వంలో నిర్మాణాలకు ప్రజలు ఇబ్బంది పడిన సందర్భాలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లాయి. ఎద్దుల బండి,ట్రాక్టర్ ద్వారా ఇసుక తీసుకెళ్లడం గ్రామీణులకు ఉన్న హక్కు అని నేటి కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు హుకుం జారీ చేశారు. వైకాపా ప్రభుత్వంలో ఇసుక అంటే బంగారంతో సమానంగా భావించేవారు ఏపీ ప్రజలు. కానీ సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం సమయంలో ఇసుక విధానంలో మార్పులు తీసుకొచ్చి,ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత ఇసుక విధానంపై ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఇదిలా ఉండగా మండలంలో వంగపూడి గ్రామంలో కొన్ని నెల లుగా గృహ అవసరాల నిమిత్తం ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించడం జరుగుతుంది. ఈ పెత్తనం అంతా మండలంలో ఓ అధికారి ఒక విఆర్ఏకు అప్పగించడంతో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శుల అనుమతులు పత్రాలు లేకుండానే ఇష్టారాజ్యంగా ఇక్కడ ఇసుకను తరలించేందుకు చొరవ చూపడంతో ప్రజల నుండి పలు ఆరోపణలు వెలవెత్తుతున్నాయి. వంగలపూడి ఇసుక ర్యాంపు నుండి ప్రతిరోజు నిత్యం 200 నుండి 350 ట్రాక్టర్ల వరకు ప్రతిరోజు ఇసుక రవాణా జరుగుతుంది. గృహ అవసరాలకు తీసుకుని వెళ్ళే ట్రాక్టర్లు కొన్ని ఉంటే మరికొన్ని ఇసుక ట్రాక్టర్ల యాజమానులు ఇదే అదునుగా తీసుకుని కోరుకొండ,గోకవరం జగ్గంపేట,రాజానగరం... వంటి ప్రాంతాలకు ఇసుకను తరలించి అధిక మొత్తంలో వేలల్లో సొమ్ములు చేసుకుంటున్నారు. ఈ ర్యాంపు నందు పంచాయతీ కార్యదర్శి అనుమతి పత్రం బదులుగా 100 రూపాయలు ఒక విఆర్ఏ తీసుకుంటున్నట్లుగా ఆ నోట.. ఆ నోట.. ట్రాక్టర్ డ్రైవర్లు నుండే బలంగా వినబడుతున్నాయి. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వంగలపూడి ఇసుక ర్యాంపు నందు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 25 జట్లు పనిచేస్తున్నాయి. ఒక్కొక్క జట్టు నందు 12 మంది కూలీలు ఉంటున్నారు. ఈ జట్లు కూలీలు ట్రాక్టర్కు లోడింగ్ నకు 500 రూపాయలు వసూలు చేస్తున్నారు. దూర ప్రాంతాలనుండి గాని సమీప ప్రాంతాల నుండి గాని పంచాయతీ కార్యదర్శి అనుమతి పత్రం లేనట్లయితే కనీసం వంద రూపాయలు ఈయన



గారికి ఇవ్వాల్సిందే. దాంతో ఈ ప్రబుద్ధుడి ఆదాయం ప్రతి రోజు వేలల్లో మూడు పువ్వులు ఆరు కాయలన్న చం దంగా కొనసాగుతుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అడిగే వారు లేకపోవడం వలన కూటమి ప్రభుత్వ పాలసీకి తూట్లు పడుతున్నాయని కూటమి నాయకులే అంటున్నారు. ప్రతిపక్షాల నుండి అయితే బలంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇసుక వ్యాపారం కోసమే ట్రాక్టర్లను తిప్పేవారు మితిమీరిన వేగంతో రహదారిపై ట్రాక్టర్లను నడపడం వలన ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం వచ్చి పడుతుందోనని మండల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. పలు సందర్భాల్లో అధికలోడుతో వేగంగా ట్రాక్టర్లను నడపడం వలన చక్రాలు విరిగి కింద పడిన సందర్భాలు లేకపోలేదు. కాలం చెల్లిన ట్రాక్టర్లతో ఇష్టారాజ్యంగా అధిక లోడుతో మితిమీరిన వేగంతో నడుపుతున్న టాక్టర్లకు రవాణా శాఖ అధికారులు తక్షణమే స్పందించి అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతు న్నారు. ట్రాక్టర్ ట్రక్కులపై ఇసుక లోడుతో ఎటువంటి టార్బల్ కప్పకుండా అతివేగంగా ప్రయాణించడం వలన వెనక వెళుతున్న ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో ఇసుకపడి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఏది ఏమైనా ఇసుక పాలసీ విధానం సక్రమంగా కొనసాగేందుకు ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా జిల్లా అధికారులు,మండల అధికారులు వంగలపూడి ఇసుక ర్యాంపు నందు ఆ విఆర్ఏ చేతివాటం కొనసాగకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాలు, ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలు

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత రాజ్యాంగసభ సభ్యుడు జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలు ఆదివాసి జేఏసీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసి మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ,ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడ వరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు రెవెన్యూ గ్రామంలోని యలగాడ నాగేశ్వరరావు ఇంటి ప్రాంగణంలో భారత రాజ్యాంగసభ సభ్యుడు ఆదివాసి మహాసభ వ్యవస్థాపకులు జైపాల్ సింగ్ ముండా 122వ జయంతి వేడుకలు సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళులర్పించామన్నారు. జైపాల్ సింగ్ ముండా విద్యావేత్తగా, క్రీడాకారునిగా, ఉద్యమకారునిగా,రాజకీయ నాయకునిగా, భారత రాజ్యాంగ సభ సభ్యునిగా జీవితాంతం ఆదివాసుల హక్కుల కోసం పోరాడి వారి హక్కులు భారత రాజ్యాంగంలో చేర్పించిన బహుముఖ ప్రజ్ఞాశాలి,ఆదివాసి మహాసభ వ్యవస్థాపకులు జైపాల్ సింగ్ ముండా అన్నారు.ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తి నేటి తరం యువతీ యువకులకు ఆదర్శనీయమన్నారు.పోలవరం



జాతీయ ప్రాజెక్టు నిర్వాసితులకు కొత్త భూ సేకరణ చట్టం ప్రకారం సెక్షన్ 42 (3) ప్రకారం ముంపు గ్రామాల్లోని సుమారు 50 వేల ఎకరాల వన సంరక్షణ సమితి భూములకు పరిహారం చెల్లించాలి.రూల్ 24 ప్రకారం ముంపు గ్రామాలకు చెందిన భూమిలేని ఎస్సీ ఎస్టీలకు ఒక్కొక్కరికి కనీసం ఎకరం భూమి అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలి.రాష్ట్ర ప్రభుత్వం 2021లో జారీ చేసిన జీవో.ఆర్ నెం.224 ప్రకారం ఒక్కొక్క నిర్వాసితునికి పది లక్షల రూపాయలు చెల్లించాలి.నాలుగు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్కరికి ఈ మేరకు పదిలక్షల రూపాయలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించలేదన్నారు. భూసేకరణ నోటిఫికేషన్లు కాలదోషం పట్టాయి. ఆర్ అండ్ ఆర్ కాలనీలోకి నిర్వాసితులు వెళ్లే రోజే 18 సంవత్సరాల వారికి ప్యాకేజీ కటాఫ్ డేట్గా పరిగణించాలి. కొత్త భూసేకరణ చట్టం ప్రకారం సబ్ రిజిష్టర్ విలువకు మూడు రెట్లు అదనంగా అనగా ఎకరానికి 36 లక్షలు భూపరిహారం చెల్లించాలి. ఆర్ అండ్ ఆర్ కాలనీలకు చట్టంలో పేర్కొన్న 25 సౌకర్యాలు కల్పించాలి.అలాగే పోలవరం నిర్వాసితుల సమస్యలపై కొత్త చట్టం ప్రకారం చర్యలు తీసు కోవాలన్నారు. అనంతరం నూతనంగా సెలెక్ట్ అయిన పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు జైపాల్ సింగ్ ముండా చిత్రపటాలు దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి చేతుల మీదుగా పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఆదివాసి మహాసభ కన్వీనర్ అరగాటి వీరభద్ర రెడ్డి, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి,చెదల నాగిరెడ్డి, కెచ్చేల అబ్బాయి రెడ్డి,మామిడి చిన్నారెడ్డి,పూనెం విష్ణు, మడకం చంద్రావు, గడుతూరి చిన్నారావు, ముర్రం పెంటన్న దొర,బిజెపి సోషల్ మీడియా కార్యదర్శి నడిపూడి భాను శంకర్ రెడ్డి, మడకం శంకరమ్మ,నడిపూడి గాంధీరెడ్డి, మద్దేటి సతీష్, సింబోతుల దుర్గాప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కుల సాధనకై విద్యార్థి సంఘం ఏర్పాటు

**స్వతంత్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆవిర్భావం : తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా గుదే వంశీ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" అనుబంధ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసామని,ఏ విద్యార్థులకు రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధనకై ఈ విద్యార్థి సంఘం పనిచేయబోతుందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్ బర్రే ఆనంద్ కుమార్ ఉద్ఘాటించారు.ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితుల్కెన గుదే వంశీకి నియామక పత్రం అంద చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 21-ఎ, 45, 46 అమలుకు విద్యార్థి సంఘం పనిచేస్తుందన్నారు. స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) అనుబంధ విద్యార్థి సంఘంగా "స్వతంత్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎస్.ఎస్.ఎఫ్)ఏర్పాటు చేయబోతున్నామని, అందులో భాగంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి రోజున ప్రకటన విడుదల చేస్తున్నామని తెలిపారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో



ఉన్న విద్యావంతుల శాతాన్ని బట్టి పరిగణలోకి తీసుకోవాలని, అలాంటి దేశ మనుగడను నిర్దేశించే విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చి, కొన్ని వర్గాల చేతిలో గుత్తాధిపత్యంగా మారుస్తూ, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవస్థ నడుస్తున్నప్పటికీ పాలకులు, ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తమ స్వార్థపూరిత అవసరాల కోసం దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. మహోన్నత భారత రాజ్యాంగం ఆర్టికల్ 46 కి అనుగుణంగా కల్పించవలసిన హాస్టల్లు, స్కాలర్షిప్లు, ఇతర విద్య వసతులను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు. రాజ్యాంగ వ్యతిరేక విధానాలను తూర్పర పడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తద్వారా దేశ భవిష్యత్తును రక్షించేందుకు "స్వతంత్ర స్టూడెంట్స్ ఫెడరేషన్" పనిచేయబోతుందని అన్నారు. గుదే వంశీ మాట్లాడుతూ తనకు ఉన్నతమైన బాధ్యతను అప్పగించిన బర్రే ఆనంద్ కుమార్కి కృతజ్ఞతలు తెలుపుతూ, నిబద్ధతతో తన బాధ్యతలను నిర్వహిస్తానని, తూర్పుగోదావరి జిల్లాలో విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా, "స్వతంత్ర స్టూడెంట్స్ ఫెడరేషన్" తరపున వారికి అండగా నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి పాటుపడతామన్నారు. సమావేశంలో జి.అమర్, విజయ్ కుమార్, కొత్తపల్లి మహేష్, బందిల దుర్గాప్రసాద్, బి.వంశి, వి.సాయి కిరణ్,పి జనార్ధన్, గణేష్, చ్కెతన్య,దిలీప్,సత్య, విగ్నేష్,నీలం వినయ్,రోషన్, ఫర్దిన్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో ప్రేమాయణం కేరాఫ్ ధర్మవరం నటులు పరిచయ వేదిక



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక ఆనంద్ నగర్ గాదిరెడ్డి నగర్ లో శ్రీఆర్ట్స్ ఫేమస్ ఫిల్మ్స్ బ్యానర్ లో ప్రొడ్యూసర్ పెంకె శ్రీనివాస్ నిర్మాణంలో ఫేమస్ ప్రసాద్ దర్శకత్వంలో సినిమా ప్రేమాయణం కేరాఫ్ ధర్మవరం నటిస్తున్న నటులు పరిచయ వేదిక కార్యక్రమాన్ని యూనిట్ సభ్యులు నిర్వహించారు.సినీ నిర్మాత ఎన్9 తెలుగుఛానల్ సీ.ఈ.ఓ పెంకె శ్రీను,చిత్ర దర్శకులు ఫేమస్ ప్రసాద్, సహాదర్శకురాలు సుగుణ మారెళ్ళ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ శ్రీను మాట్లాడుతూ ఈ సినిమా కథ డైరెక్టర్ చెప్పగానే ఒక అన్న చెల్లి మధ్య ఉండే సెంటిమెంట్ స్టోరీ చాలా బాగుందని,సినిమా సక్సెస్ అవుతుందని నమ్మకం వచ్చింది అని చెప్పారు.డైరెక్టర్ ఫేమస్ ప్రసాద్ మాట్లాడుతూ లోకల్ టాలెంట్ ని ప్రోత్సహిస్తూ ఈ మూవీని ఓటిటి వరకు తీసుకెళ్తానని. అలాగే ప్రొడ్యూసర్ శ్రీను కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సినిమాలో నూతన నటీనటులుగా పరిచయం అవుతున్న నటులు హీరో మణి (ఎన్.ఎస్),హీరోయిన్ మహతి, విలన్ సతీష్ వద్దిపర్తి,సహానటి సంతోష్ రూప,బాలుపిల్లంగోరు,వి.అర్.ఏ వై.టి మూర్తి తణుకు, గోదావరి విజయ్,రవణమ్మ, పండు,శేఖర్,శివ,గణేష్ ఈ సంధర్భంగా ప్రొడ్యూసర్ శ్రీనివాస్ కు పరిచయం అయ్యారు.

## కెఎన్ఆర్ విద్యా సంస్థలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




పిడుగురాళ్ళ, విశ్వం వాయిస్ న్యూస్: పలనాడు జిల్లా పిడుగురాళ్ల -కొండమోడు లోని కెఎన్ఆర్ సంస్థల పి.ఎస్. ఆర్ డిగ్రీ కాలేజీ నందు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త రచయిత్రి ఆడపిల్లల ఆడపిల్లల విద్య కోసం నిరంతరం పాటుబడిన సామాజిక సంఘసంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శ్రీమతి సావిత్రిబాయి పూలే కి నివాళులర్పించినారు . ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్ రావు కళాశాలలోని మహిళఉపాధ్యాయులను శ్రీమతి కోనేటి ప్రసన్న నరసింహారావు, షేక్ రజియా, బి ఇందు లను ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు సాదినేని నరసింహారావు, శ్రీనివాస రావు, వీరాంజనేయులు, యాకోబు, రాజా, సురేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకుపోదాం



**ఆధునిక సరికొత్త రివిజనిజన్ని ఓడిద్దాం..**
**విప్లవోద్యమానికి తూట్లు పొడిచిన ఎస్వీ, చిట్టిపాటి ముఠా చేరికను న్యూడెమోక్రసీ ల ఐక్యతగా అభివర్ణించడం సిగ్గుచేటు**
**సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కమిటీ సభ్యులు కామ్రేడ్ టాన్య విమర్శ**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆధునిక సరికొత్త రివిజనిజన్ని ఓడించి ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకు పోదామని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కమిటీ సభ్యులు కామ్రేడ్ టాన్య పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం కొత్త రోడ్ లోని మావోభవనంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉభయ గోదావరి జిల్లాలు కమిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి జిల్లా కేంద్రంలో సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు కిరణ్ కుమార్ అధ్యక్షతన సభ నిర్వహించారు. రెండు న్యూడెమోక్రసీ ల వీలినం పేరుతో వైకే న్యూడెమోక్రసీ -ఎస్వీ, చిట్టిపాటి తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కమ్యూనిస్టు మేధావులు, విప్లవకారులు, ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ టాన్య మాట్లాడుతూ 1996, 2004 లో జరిగిన మహాసభలలో పార్టీ ఆమోదించిన విధానాలకు వ్యతిరేకంగా విధానాలను రూపోందించుకున్న వైకే న్యూడెమోక్రసీ కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి ప్రతిపాదించిన ప్రతిఘటన లైన్ కు తీలోదాకలు ఇచ్చిన వైకే న్యూడెమోక్రసీ కి న్యూడెమోక్రసీ పేరు పెట్టుకునే హక్కు లేదని అన్నారు. 2024 ఏరియా కమిటీ సమావేశం సందర్భంగా ఏరియా కమిటీ నిర్ణయాలకు భయపడి గుంటూరులో పార్టీ బహిష్కరించిన నాదెండ్ల బ్రహ్మయ్య హత్యను అడ్డుపెట్టుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక ముఠాగా పార్టీ నుండి బయటికి వెళ్లిన ఎస్వీ, చిట్టిపాటి లు రెండు న్యూడెమోక్రసీ ల విలీనం అని చెప్పుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. వీరి కలయిక వైకే వర్గంలో, ఎస్వీ చిట్టిపాటి ల ముఠాలో చేరడం తప్ప రెండు పార్టీల వీలినం కాదని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు విప్లవకారులు, మేధావులు, ప్రజలు అలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ దేశాన్ని సరళీకృత అర్థిక విధానాల పేరుతో దేశానికి ఈ అసమానతల దుస్థితి తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీకి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వడం అంటే వీరు రివిజనిస్టు విధానాన్ని ఎత్తుకున్నట్లు అర్థం అవుతుందని స్పష్టం చేశారు. దేశంలో నరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న ఫాసిస్ట్ విధానాలను, వర్గ పోరాటాల ద్వారానే ఎదుర్కోగలమని ప్రకటించారు. ఫాసిస్ట్ విధానాలను ఎదుర్కోనే పేరు మీద ఒక బూర్జువా పార్టీని వీడి ఇంకో పార్టీ కి మద్దతు ఇవ్వడం ఎలా సరైంది అని ప్రశ్నించారు. కామ్రేడ్ చంద్రన్న ప్రధాన కార్యదర్శిగా ఉన్న న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన లైన్ ను ముందుకు తీసుకుపోతుందని కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు దృడంగా ఉండాలని మన వ్యతిరేకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండ గట్టాలని పిలుపు ఇచ్చారు. అదేవిధంగా దేశంలో మూడ´వసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ప్రభుత్వం పేరుతో నియంతృత్వ విధానాలను అధికారిక విధానాలుగా ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు ఈ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడె మోక్రసీ నాయకులు ప్రకాష్, తూర్పుగోదావరి జిల్లా పార్టీ జిల్లా నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు,బీమశంకర్, రాజశేఖర్, అనసూయ, చిట్టిబాబు, తదితరులు మాట్లా డారు. వైకే, ఎస్వీ చిట్టిపాటిల అవకాశ వాద విధానాలపై విమర్శలు చేశారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో భానుప్రసాద్, దినేష్, మణి, సూరిబాబు, బాలురెడ్డి, దూలన్న, సుందరం, ాజారెడ్డి,సిద్దు ఉభయ గోదావరి జిల్లాల నుంచి 100 మంది ప్రతినిధులు హాజరైయ్యారు.

# సావిత్రిబాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి

**ప్రభుత్వానికి డాక్టర్ అనుసూరి పద్మలత వినతి**



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం సావిత్రి బాయి పూలే 194వ జయంతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనసూయ పద్మలత ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ స్త్రీలవృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బెడ్ షీట్స్ ( దుప్పట్లు ) పిల్లో కవర్లు, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. వారందరికీ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అంద చేశారు.డాక్టర్ పద్మలత మాట్లాడుతూ భారతదేశంలో స్త్రీలను అదమ జాతిగా పరిగణించి, విద్యకు దూరం చేసిన ఆ రోజుల్లో, తన భర్త జ్యోతిరావు పూలే చేతిలో దేశంలోనే ప్రప్రథమ ఉపాధ్యాయురాలిగా శిక్షణ పొందిన గొప్ప మహిళ సావిత్రి భాయ్ పూలే అని కొనియాడారు.అంతటితో ఆగకుండా, తన తోటి మహిళలకు విద్య నేర్పడం కోసం ఎంతగానో శ్రమించిన సావిత్రి భాయ్ పూలే నేటి మహిళలందరికీ ఆదర్శనీయురాలని అన్నారు. వారికి పిల్లలు కలగకపోయినప్పటికి, సమాజమే తమ బిడ్డలుగా భావించి నిరంతరం సమాజ సేవలో తరించి అసువులు బాసిన పూలే పుణ్య దంపతులను నేటి తరం స్ఫూర్తిగా తీసు కోవాలని డాక్టర్ అనుసూరి పద్మలత కోరారు.అదే విధంగా ఆమె జన్మ దినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయురాళ్ల జన్మదినముగా ప్రకటిం చాలని డాక్టర్ అనుసూరి పద్మలత ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షురాలు కొల్లేపల్లి సుభాషిణి, సెక్రటరీ వినయ కుమారి, సంఘ జాయింట్ సెక్రటరీ భారతి, మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రి మహిళా కళాశాల లో సావిత్రిబాయిపూలే 193వ జయంతి ఘన నివాళి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: శుక్రవారం ఉదయం స్థానిక రాజమహేంద్రి మహిళా జూనియర్,డిగ్రీ,పీ.జీ. కళాశాలలో సావిత్రి బాయిపూలే 193వ జయంతి సందర్భంగా జయంతి వేడుక కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ముందుగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ లతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన ఆనాటి మనదేశంలో, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలి గా పాఠశాలలు ప్రారంభించి, 1848 మే 12 న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారనీ, సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తప్పని ధీశాలి ఆమె అని కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనం దించారన్నారు. తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారం భించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె అని, దళితుల, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే అన్నారు. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారనీ అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొన్నారని, ఈ నేపథ్యంలోనే 1849లో జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే దంపతులు గృహ బహి ష్కారానికి గురిఅయ్యారని అన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ.దంటు వీర వెంకట్రావు, అధ్యాపకులు కే.లక్ష్మి, రామేశ్వరి, శిరీష, సునీత, దివ్య, శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్. ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి



- 5న విజయవాడలో హైందవ శంఖారావం
- బహిరంగ సభకు తరలిరావాలి
- విహెచ్ పి నేత శ్యామ ప్రసాద్ ముఖర్జీ

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ప్రభుత్వ అజమాయిషీ నుంచి తప్పించి, దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 5వ తేదీన విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్టు దగ్గర కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ లో నిర్వహించే హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని విశ్వహిందూ పరిషత్ (విహెచ్ పి)ఆంధ్రప్రాంత ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ సభ్యుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరారు. స్థానిక జాంపేట లోని విహెచ్ పి కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి కనీసం ఐదారు మంది చొప్పున ఈ సభకు రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 1956లో వచ్చిన దేవదాయ చట్టానికి 1961,1987లలో మార్పులు చేసినప్పటికీ ఎటువంటి న్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వ అజమాయిషి లేకుండా హిందువులే నిర్వహించుకునేలా చట్టబద్ధతమైన నిర్ణయం చేయాలని ఆయన కోరారు. ఏదైనా ఆలయంలోకి వెళ్తే చాలు, దర్శనం టికెట్ మొదలుకుని ప్రసాదం వరకు అన్నింటికీ రేట్లు కొనసాగించడం వలన సామాన్య మధ్య తరగతి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. ముఖ్యంగా తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే నానాయాతన పడాల్సి వస్తోందన్నారు. ధనవంతులు ఎలాగైనా వెళ్తారని, సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆలయాల్లో టికెట్ల రూపంలో వసూళ్లు చేస్తూ, మరోపక్క ప్రతి ఆలయానికి 15శాతం సర్వ శ్రేయోనిధి (కామన్ గుడ్ ఫండ్) పేరిట టాక్స్ విధిస్తున్నారని, ఈ నిధిని కూడా ఎలా వినియోగిస్తున్నారో చూస్తూనే ఉన్నామని ఆయన అన్నారు. అందుకే స్వయంప్రతిపత్తి గల ఉత్తమ ధార్మిక వ్యవస్థకు దేవాలయాలను అప్పగించి, హిందువులే నిర్వహించుకునేలా చేయాలని కోరుతూ జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని, ఇందులో భాగంగా హైందవ శంఖారావం బహిరంగ సభను విజయవాడలో నిర్వహిస్తున్నామని శ్యామప్రసాద్ ముఖర్జీ చెప్పారు.భూపాలపట్నం ఆత్మానంద స్వామి, విహెచ్ పి విభాగ్ సత్యనారాయణ,నగర అధ్యక్షుడు వై సూర్య సత్యనారాయణ,నగర కార్యదర్శి జయశంకర్,తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ యువతకు ఉపాధి లక్ష్యంగా
# రాదిశాటెక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభం





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: సివిల్,మెకానికల్ ఇంజ నీరింగ్, డిప్లమో కోర్సులు పూర్తిచేసి తల్లిదండ్రులకు దూరంగా హైదరాబాద్, బెంగళూర్ వంటి సిటీలకు వెళ్ళడానికి ఇబ్బంది పడే యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో రాదిశాటెక్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించినట్లు ఆ సంస్థ సిఇవో జోన్నాడ సుమిత వెల్లడించారు. స్థానిక ప్రకాశంనగర్ ఎస్‌విబి నిధి ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో రాదిశా టెక్‌ను గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో సిఇవో సుమిత మాట్లాడుతూ బిటెక్, బిఇ, డిప్లమో కోర్సులు చేసినప్పటికీ తల్లిదండ్రులను వదిలి దూరప్రాంతాలకు వెళ్ళలేక చాలా మంది యువత ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే రూ.15వేలు, రూ.25వేలకు సిటీలలో ఉద్యోగాలు చేయడం, ఇబ్బందికరమైన సిఫ్ట్‌లతో ఉద్యోగాలు చేయలేని పరిస్థితి ఉందన్నారు. అలాంటి వారికి రాజమహేంద్రవరంలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాడిష్ టెక్‌ను స్థాపించామన్నారు. ప్రస్తుతం 15 మందితో ప్రారంభిస్తున్న ఈ సంస్థను మార్చినాటికి 100 మందికి విస్తరిస్తామన్నారు. ప్రదీప్‌కుమార్ గోగుల మాట్లాడుతూ సివిల్, మెకానికల్, డిప్లమె విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడాలనుకునే వారికి ఇదొక చక్కటి అవకాశం అన్నారు. సంస్థ ఫౌండర్ కెఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి
# ఆలయం వద్ద కోలాటం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక శివజ్యోతి థియేటర్ చైతన్య టాక్సీ స్టాండ్ వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు ముదిగంటికృష్ణమాచార్యులు,వీరపండు ఆధ్వర్యంలో కోలాటం జరిగింది.కోలాటం బృందానికి అన్నపూర్ణ కేటరింగ్ సతీష్ దంపతులు కోలాటం బృందాన్ని ప్రోత్సాహించిన సతీష్ దంపతులకు ఆంజనేయస్వామి ఆశీస్సులు అందచేసి ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగచేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మణరావు వారి కుమారుడు వారి కుమారులు పవన్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వెంకట రమణ, పరుశురాం,వెంకటరాజు, నాగేశ్వరరావు,రామారావు,బాబి,బర్ల అప్పారావు,గోరి వీరభద్రరావు,భంజనేని,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబమే భవితకు బాసట

**అభిజ్ఞా భారత్ సంస్థ (ఏ బి ఓ) వ్యవస్థాపక చైర్మన్ డా. డి.శ్రీదేవి**
**వసతి గృహానికి రిఫ్రిజిరేటర్ బహుకరణ**




హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్: కుటుంబమే భవితకు బాసటని అడ్వకేట్, అభిజ్ఞా భారత్ సంస్థ ( ఏబీవో) వ్యవస్థాపక చైర్మన్ డా. డి. శ్రీదేవి అన్నారు.డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్,నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 1న ప్రపంచ కుటుంబ దినోత్సవం సందర్భంగా బాలికల ఎస్సీ వసతి గృహంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు గెలిచిన వారికి గురువారం బహుమతులను డా.శ్రీదేవి, ఐనంపూడి శ్రీలక్ష్మి,కె.ప్రభావతి, జయశ్రీ, జి.కృష్ణ వేణి, డా.హిప్నో పద్మా కమలాకర్ అంద జేశారు. వసతి గృహానికి రిఫ్రిజిరేటర్ ను అందజేశారు.ఆమె మాట్లాడుతూ కుటుంబం ప్రతి వ్యక్తి జీవితానికి ప్రధాన ఆధారస్తంభమన్నారు. ఇది వ్యక్తుల మనోభావాలు, విలువలు,వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దే మూలాధారంగా నిలుస్తుందని తెలిపారు. కుటుంబసభ్యుల మధ్య ఉన్న అవగాహన,వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి న్నారు.జి.కృష్ణ వేణి మాట్లాడుతూ కుటుంబం ప్రగతికి ప్రేరణగానూ,సమాజం యొక్క మెరుగైన భవిష్యత్తుకు పునాది పాత్ర పోషిస్తుం దన్నారు. ఐనంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఒకే ప్రపంచం, ఒకే కుటుంబం" అనే థీమ్‌తో,ఈ దినం ప్రపంచ శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు పిలుపునిచ్చారు. మనమంతా ఒకరిని మరొకరు సంతోషంగా, దయతో స్వీకరించే అవసరాన్ని గుర్తు చేస్తుందని చెప్పారు. డా హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ గ్లోబల్ ఫ్యామిలీ డే ప్రపంచ శ్రేయస్సును, ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని ప్రోత హించే రోజని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం కలిసి పని చేయాలని తెలిపే ఒక రిమైండర్‌గా పనిచేస్తుందన్నారు. ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా గుర్తించి, మతాలు, సంస్కృతులు, జాతీ యతల మధ్య ఉన్న భేదాలను అధిగమించేలా చేయాలని కోరారు. పిల్లలు మీరంతా వసుధైక కుటుంబంలా ఉండాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

# 1వ మండలం బీజేపీ అధ్యక్షురాలిగా యెర్రా వెంకట నాగదేవి



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: బీజేపీ సంస్థగత నిర్మాణంలో భాగంగా రాజమండ్రి తొమ్మిదవ మండలం బీజేపీ అధ్యక్షురాలిగా స్థానిక 46 వ డివిజన్ కు చెందిన యెర్రా వెంకట నాగదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో ఉన్న బీజేపీ బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యుల ఏకాభి ప్రాయంతో మండల రిటర్నింగ్ అధికారి తనుబుద్ది భాస్కర్ సమ క్షంలో ఒకటవ మండల అధ్యక్షురాలిగా తుమ్మగుంట రమణమ్మ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నిక కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తొమ్మిదవ మండలం అధ్యక్షురాలు యెర్రా వెంకట నాగదేవి మాట్లాడుతూ బీజేపీ రాజ మండ్రి అసెంబ్లీ తొమ్మిదవ మండల అధ్యక్షు రాలు గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న బీజేపీ నాయ కులకు, కార్యకర్తల ధన్యవాదాలు తెలియ జేస్తూ, మండలం అధ్యక్షు రాలు పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా భావిస్తూ బీజేపీ అభ్యున్నతికి నిబద్ధతతో పనిచే స్తూ, మండలం లో ప్రజా సమస్యలపై దృష్టి సారించి, ప్రతి ఒక్కరిని బీజేపీ కి ఆకర్షితులను చేస్తూ పార్టీ అభివృద్ధి కి పాటు పెడతానని, త్వరలోనే పూర్తి స్థాయిలో మండల కమిటీ నిర్మాణం జరుగ ుతుంది తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో నిల్లా ప్రసాద్, పెమ్మడి వీర్రాజు, పాలవలస బాబ్జి, ఉమా నాగ జ్యోతి, చా గంటి నరసింహారావు, పరశురాం, మీనాక్షి, దమ యంతి, నరేంద్ర సింగ్, బి. హరి కుమార్,భరత్ సింగ్, దొడ్డి రాజబాబు, శ్రీదేవి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పాన్ ఇండియాలో మరో బాహుబలి?



పాన్ ఇండియాలో మరో బాహుబలి దిగుతుందా? మరో భారీ పిరియాడిక్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయా? అంటే అవుననే తెలుస్తోంది. అయితే ఈసారి ఆ ఛాన్స్ తీసుకుంటుంది టాలీవుడ్ కాదు కోలీవుడ్. అవును ఇది అక్షర సత్యం. తల అజిత్ కథానాయకుడిగా కనులు కనులు దోచాయంటే ఫేం దేశింగ్ పెరియసామి ఆ సాహసానికి పూనుకుంటున్నాడు. దేశింగ్ తొలి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలందుకున్నాడు. దర్శకుడిగా తనకంటూ ఓ ఇమేజ్‌ని క్రియేట్ చేసుకున్నాడు. దీంతో తదుపరి ప్రాజెక్ట్ ని ఏకంగా పాన్ ఇండియాలోనే ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమా బాహుబలి తరహాలో ఉంటుందని సమాచారం. భారీ పిరియాడిక్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్నట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉందని సమాచారం. మొత్తానికి కోలీవుడ్ నుంచి బాహుబలి లాంటి సినిమా దిగడం అన్నది గొప్ప విషయమే. కోలీవుడ్ పాన్ ఇండియా మార్కెట్ కోసం ఎంతగా తపిస్తుందో చెప్పాల్సిన పని లేదు. ఇటీవలే కంగువ సినిమాతో సూర్య ఓ అటెంప్ట్ చేసాడు. కానీ ఆ సినిమా దారుణమైన ఫలితాన్ని అందించింది. అంతకు ముందు తంగలాన్‌తో విక్రమ్ కూడా ఓ ప్రయోగం చేసాడు. అది ఆశించిన ఫలితాన్నివ్వలేదు. లోకేష్ కనగరాజ్, నెల్సన్ దిలీప్ కుమార్ లాంటి స్టార్ మేకర్స్ ప్రయత్నిస్తున్నారుగానీ ఇంతవరకూ వాళ్ల సినిమాలు కూడా 1000 కోట్ల క్లబ్‌లో చేరలేదు. దీంతో కోలీవుడ్‌కి పాన్ ఇండియా మార్కెట్ అన్నది అందని ద్రాక్షగానే మారింది. ఈ నేపథ్యంలో దేశింగ్ బాహుబలి లాంటి కంటెంట్‌ని ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అందులో అజిత్ అవ్వడం అన్నది మరో సంచలన విషయం. అజిత్ నిజంగా బాహుబలి లాంటి కటౌట్. ఆ కథకి పక్కాగా సెట్ అయ్యే నటుడు. ఇప్పటివరకూ అతడు పిరియాడిక్ స్టోరీలను టచ్ చేసింది లేదు. మరి దేశింగ్ అటెంప్ట్ ఎంతవరకూ వర్కౌట్ అవుతుందో చూడాలి. ప్రాజెక్ట్ కి సంబంధించిన పూర్తి సమాచారం త్వరలో అధికారికంగా బయటకు రానుంది.

## భీముడు మనవడు భూమ్మీదకు వస్తాడా?.. ఇంట్రెస్టింగ్ గా 'బార్బరిక్' టీజర్

ఇండియన్ సినిమాలో ప్రస్తుతం మైథలాజికల్ సినిమాల ట్రెండ్ నడుస్తోంది. ఇటీవల కాలంలో ఫిలిం మేకర్స్ అందరూ పురాణాలు, ఇతిహాసాల ఆధారంగా రాసుకున్న కాన్సెప్ట్‌తో చిత్రాలను తెరకెక్కించడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. సమకాలీన కథలతో పౌరాణిక ఇతిహాసాలను బ్లెండ్ చేస్తూ బిగ్ స్క్రీన్ మీద అద్భుతాలు సృష్టిస్తున్నారు. రామాయణ, మహాభారతాల్లోంచి పాత్రలను తీసుకుని గ్రాండ్‌గా సినిమాలు రూపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు "త్రిబాణధారి బార్బరిక్" అనే మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. "త్రిబాణధారి బార్బరిక్" చిత్రానికి మోహన్ శ్రీవాత్స దర్శకత్వం వహిస్తున్నాడు. 'ది రాజాసాబ్' డైరెక్టర్ మారుతి ఈ మూవీకి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. వానర సెల్యులాయిడ్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1గా విజయ్‌పాల్ రెడ్డి అదిధాల నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్, మోషన్ పోస్టర్ ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. న్యూ ఇయర్ లో మేకర్స్ ఈరోజు (జనవరి 3) ఉదయం టీజర్ ను రిలీజ్ చేసారు. హైదరాబాద్ లో ఏఏఏ సినిమాస్ లో నిర్వహించిన ఈవెంట్ లో మారుతి ఈ మూవీ టీజర్ ను లాంచ్ చేసి చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ అందజేశారు. హిందూ పురాణాల ప్రకారం భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరికుడు (బార్బరిక్). ప్రపంచం చూడని అలాంటి ఐకానిక్ క్యారక్టర్ పేరు మీదుగా 'త్రిబాణధారి బార్బరిక్' సినిమా రూపొందిచడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇంటెన్స్ క్యారెక్టర్స్, వారి సీరియస్ ఎక్స్ ప్రెషన్స్ తో ఈ టీజర్ ప్రారంభమవుతుంది. భీష్మ శబదం, శ్రీ గరుడ పురాణం గ్రంధాలను ప్రధానంగా చూపించగా.. "స్వీయ నాశనానికి మూడు ద్వారాలు ఉన్నాయి" అని రంగస్థల నాటకంలో శ్రీకృష్ణుడి పాత్రధారి చెబుతాడు. ఆ తర్వాత క్రైమ్ అండ్ ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలతో సాగిన ఈ టీజర్.. వసిష్ట ఎన్ సింహా - సాంచి రాయ్ మధ్య ప్రేమకథను కూడా పరిచయం చేస్తుంది.




## సినీ వాయిస్ CINEMA

## ఫాలోవర్ల హృదయాలను బంధించిన టీనా దత్తా


టీనా దత్తా తన అద్భుతమైన ఉనికితో ప్రేక్షకులను ఆకట్టు కుంటుంది. ఫోటోగ్రాఫర్‌ల దృష్టిని కూడా మసక బారడం ద్వారా ఆమె దృష్టిని ఆకర్షించడంలో ప్రతిభ ఉంది. ఆమె అందం మరియు అందం అందరి దృష్టిని ఆకర్షించడం ద్వారా ప్రకాశిస్తుంది. టీనా దత్తా భారతీయ టెలివిజన్‌లో సుప్రసిద్ధ నటి. ఉత్తరాన్ అనే జనాదరణ పొందిన ధారావాహికలో ఆమె తన పాత్ర ద్వారా మొదట కీర్తిని పొందింది. ఈ ప్రదర్శన తన నటనా ప్రతిభను ప్రదర్శించి వీక్షకులపై శాశ్వత ముద్ర వేసింది. ఇటీవల, ఆమె తన ప్రత్యేకమైన శైలి మరియు నైపుణ్యంతో సోషల్ మీడియాను మండించింది. టీనా తరచుగా ఇన్‌స్టాగ్రామ్ లో తన ఫాలోవర్ల హృదయాలను బంధిస్తూ తన ఫ్యాషన్ క్షణాలను పంచుకుంటుంది. హమ్ రహే నా రహే హమ్‌లో టీనా యొక్క మరొక చెప్పుకోదగ్గ ప్రదర్శన. ఈ రొమాంటిక్ డ్రామా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2023 వరకు ప్రసారం చేయబడింది. ఈ షోలో జై భానుశాలితో పాటు టీనా నటించింది. చాలా మంది అభిమానులు టర్కిష్ సిరీస్ ఇస్తాంబుల్లు గెలిన్ యొక్క అనుసరణను మెచ్చుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో, టీనా తన శక్తివంతమైన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే చిత్రాలను పంచుకుంటుంది. ఇటీవల, ఆమె అందమైన ఫారమ్ ఫిట్టింగ్ డ్రెస్ ధరించి కళ్లు చెదిరే చిత్రాన్ని పోస్ట్ చేసింది. ఆమె క్యాప్షన్‌లో ఆమె జీవితం మరియు ఆశయం గురించి ఆలోచనాత్మకమైన కోట్‌ను పంచుకుంది. ఆమె తన ప్రయాణాన్ని జరుపుకుంది మరియు తిరిగి ఆకారంలోకి రావడం గొప్ప అనుభూతిని కలిగి ఉంది.



## క్రీడా వాయిస్

## అందుకే రోహిత్ శర్మ ఆడటం లేదు


### జస్‌ప్రీత్ బుమ్రా




ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఆఖరి టెస్ట్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ దూరంగా ఉన్నాడు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఐదో టెస్ట్ నుంచి రోహిత్ స్వచ్ఛందంగా తప్పుకున్నాడు. దాంతో జస్‌ప్రీత్ బుమ్రా సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా బ్యాటింగ్ ఎంచుకుంది. జట్టు మేలు కోరే రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడని టాస్ సందర్భంగా జస్‌ప్రీత్ బుమ్రా తెలిపాడు. 'ఈ సిరీస్‌లో మేం అద్భుతమైన క్రికెట్ ఆడాం. గత మ్యాచ్ చాలా ఉత్సాహంగా సాగింది. ఈ మ్యాచ్‌లో మేం మెరుగైన ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాం. పిచ్‌పై కాస్త గడ్డి ఉంది. కొత్త బంతితో బ్యాటర్లకు సవాల్ ఎదురవ్వనుంది.మా కెప్టెన్ ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండి తన నాయకత్వ పటిమను చాటుకున్నాడు. నిస్వార్థంగా జట్టు మేలు కోరి ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. తుది జట్టులో రెండు మార్పులు జరిగాయి. రోహిత్ శర్మ ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి తీసుకోగా.. ఆకాశ్ దీప్ గాయంతో తప్పుకున్నాడు. అతని స్థానంలో ప్రసిధ్ కృష్ణ జట్టులోకి వచ్చాడు.'అని జస్‌ప్రీత్ బుమ్రా చెప్పుకొచ్చాడు. కెప్టెన్ మారినా.. టీమిండియా ఆటతీరు మాత్రం మారలేదు. అదే తడబాటు కొనసాగుతోంది. తొలి సెషన్‌లోనే టీమిండియా మూడు కీలకమైన వికెట్లు కోల్పోయింది. మిచెల్ స్టార్క్, నాథన్ లయన్, స్కాట్ బోలాండ్ నిప్పులు చెరగడంతో భారత బ్యాటర్లు క్రీజులో నిలబడేందుకు ఇబ్బంది పడ్డారు. కేఎల్ రాహుల్ (4)ను మిచెల్ స్టార్క్ ఔట్ చేయగా.. యశస్వి జైస్వాల్(10)ను స్టన్నింగ్ డెలివరీతో స్కాట్ బోలాండ్ పెవిలియన్ చేర్చాడు. కోహ్లీతో కలిసి ఆచితూచి ఆడిన శుభ్‌మన్ గిల్.. తొలి సెషన్ ఆఖరి బంతికి నాథన్ లయన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు.

## బుమ్రాతో వాగ్వాదానికి దిగిన ఆసీస్ ఆటగాడు సామ్ కోన్ స్టాస్ ..!

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ జరుగుతున్న చివరి టెస్ట్ లో భారత్ 185 పరుగులకే ఆలౌట్ అయింది. భారత ఆటగాళ్లో రిషబ్ పంత్ 40 పరుగులు చేయగా.. రవీంద్ర జడేజా 26, గిల్ 20 పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో బోలాండ్ 4 వికెట్లు తీయగా.. స్టార్క్ 3, కమ్మిన్స్ 2, లయన్ ఒక వికెట్ పడగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాను ఆదిలోనే దెబ్బ కొట్టాడు. ఈ క్రమంలోనే ఆసీస్ ఓపెనర్ సామ్ కోన్ స్టాస్ భారత కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రాతో వాగ్వాదానికి దిగాడు. కోన్ స్టాస్ భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కూడా వాగుతూనే ఉన్నాడు. ఇరిటేషన్ తెప్పించే ప్రయత్నం చేశాడు. ఆసీస్ బ్యాటింగ్ మొదలు పెట్టినప్పుడు అతను దూకుడుగా ఆడాడు. జస్ప్రీత్ బుమ్రా వేసిన మొదటి బంతినే కోన్ స్టాస్ బౌండరీ తరలించాడు. ఈ క్రమంలోనే బుమ్రా మూడో ఓవర్ బౌలింగ్ వేశాడు. నాలుగు బాల్స్ పూర్తి అయ్యాయి. ఐదో బంతి వేసేందుకు సిద్ధం కాగా. . స్ట్రైకింగ్ చేస్తున్న ఖవాజా పక్కకు జరిగాడు.దీంతో బుమ్రా ఏమైంది అంటూ.. వెనక్కు వెళ్లి బౌలింగ్ చేసే ప్రయత్నం చేశాడు. కోన్ స్టాన్ ఏదో అన్నాడు. దీంతో బుమ్రా వెనక్కు దిరిగి అతని వద్దకు వెళ్లే ప్రయత్నం చేశాడు. కోన్ స్టాస్ కూడా మాట్లాడడంతో మాటమాట పెరిగింది. ఈ క్రమంలోనే ఎంపైర్ జోక్యం చేసుకున్నాడు. దీంతో గొడవ సర్దుకుంది. ఆ తర్వాత ఓవర్ చివరి బంతికి బుమ్రా ఖవాజాను ఔట్ చేశాడు. అతను స్లిప్ లో



క్యాచ్ ఇచ్చాడు. కేఎల్ రాహుల్ క్యాచ్ పట్టాడు. దీంతో భారత ఆటగాళు ,, స్పెషల్లీ బుమ్రా కోన్ స్టాస్ వైపు చూస్తూ సంబరాలు చేసుకున్నారు. కాగా ఆస్ట్రేలియా ప్రస్తుతం ఒక వికెట్ కోల్పోయి 9 పరుగులు చేసింది. శనివారం భారత బౌలర్లు ఆసీస్ ను 150 పరుగుల లోపు ఆలౌట్ చేస్తే మ్యాచ్ పై పట్టుబిగించే అవకాశం ఉంది. లేకుంటే ఈ మ్యాచ్ కూడా చేయిజారిపోయే అవకాశం ఉందంటున్నారు. ఈ మ్యాచ్ లో రోహిత్ శర్మ ఆడలేదు. దీంతో రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకుంటారా అనే సందేహాలు వస్తున్నాయి.

## నిప్పులు చెరిగిన బోలాండ్, స్టార్క్.. కుప్పకూలిన భారత్ !



ఆస్ట్రేలియాతో ఐదో టెస్ట్‌లోనూ టీమిండియా బ్యాటర్లు తడబడ్డారు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై ఆస్ట్రేలియా బౌలర్లు నిప్పులు చెరగడంతో పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(98 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 40), రవీంద్ర జడేజా(95 బంతుల్లో 3 ఫోర్లతో 26) టాప్ స్కోరర్లుగా నిలిచారు.చివర్లో బుమ్రా(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22) విలువైన పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్బో లాండ్(4/31) నాలుగు వికెట్లతో చెలరేగగా.. మిచెల్ స్టార్క్(3/49) మూడు వికెట్లు పడగొట్టాడు. ప్యాట్ కమిన్స్(2/37) రెండు వికెట్లు దక్కాయి. నాథన్ లయన్ ఓ వికెట్ తీసాడు.తేలిపోయిన భారత బ్యాటర్లు.. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కేఎల్ రాహుల్(4) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ కాసేపటికే యశస్వి జైస్వాల్(10)ను బోలాండ్ స్టన్నింగ్ డెలివరీతో పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి విరాట్ కోహ్లీ రాగా.. ఎదుర్కొన్న ఫస్ట్ బాల్‌కే అతనికి లైఫ్ లభించింది. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్‌ను కోహ్లీ వెంటాడగా.. స్లిప్‌లో ఉన్న స్మిత్ వైపు దూసుకెళ్లింది. అయితే అతను బంతిని అందుకునే క్రమంలో నేలకు తాకడంతో అంపైర్ నాటౌటిచ్చాడు. ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఔటయ్యే ప్రమాదం నుంచి కోహ్లీ బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఆచితూచి ఆడాడు. ఓపికగా ఆడిన ఈ జోడీని నాథన్ లయన్ విడదీసాడు. తొలి సెషన్ ఆఖరి బంతికి శుభ్‌మన్ గిల్ అనవసర షాట్‌తో పెవిలియన్ చేరాడు. దాంతో భారత్ 57/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.పోరాడిన రిషభ్ పంత్.. క్రీజులోకి రిషభ్ పంత్ రాగా.. రెండో సెషన్ ప్రారంభమైన కాసేపటికే కోహ్లీ(17) మరోసారి తన బలహీనతను బయటపెట్టుకున్నాడు. మళ్లీ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని వెంటాడి పెవిలియన్ చేరాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన జడేజాతో కలిసి పంత్ పోరాడాడు. శరీరాన్ని అడ్డుపెట్టి క్రీజులో నిలబడ్డాడు. పిచ్‌పై అనూహ్య బౌన్స్ ఉండటంతో బంతి అనేకసార్లు రిషభ్ పంత్ శరీరానికి తాకింది. 107/4 స్కోర్‌తో టీమిండియా టీ బ్రేక్‌కు వెళ్లింది. చివరి సెషన్‌లోనూ పంత్-జడేజా ఓపికగా బ్యాటింగ్

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com